# ప్రజా పక్షపాతి వైయస్ఆర్..

**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త :** రాజీవ్ ఆరోగ్యశ్రీతో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించిన ప్రజాపక్షపాతి వైయస్ రాజశేఖర్‌రెడ్డి అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాజీము ఖ్యమంత్రి స్వర్గీయ డా.వైఎస్.రాజశేఖర్ రెడ్డి వర్థంతి సందర్భంగా వనపర్తి నియోజ కవర్గ శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆయ న సేవలను ఆయన కొనియాడారు. మంగళవారం హైదరాబాద్ మాదాపూర్‌లో గల కార్యాలయంలో వైయస్ఆర్ చిత్రపటానికి ఆయన పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగిన సమయంలోనే 108 అంబులెన్స్ సర్వీసులను ప్రవేశపెట్టి అత్యవసర వైద్య సేవలు అందించిన గొప్ప నాయకుడఇ, రైతు పక్షపాతిగా ఉచిత విద్యుత్, రైతులకు ఏకకాలంలో రుణ మాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేశారన్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్ చేసి ఎంతోమంది విద్యార్థులకు విద్యాపరమైన చేయూతనందించిన మహా నాయకుడని పేర్కొన్నారు. కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, ఎస్ఎల్ఎన్ రమేష్, ఆర్యభవన్ శీను, కొత్తకోట శేఖర్‌లు పాల్గొన్నారు.



వైఎస్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి

**జడ్చర్లలో యూరియా కోసం అన్నదాతల ఆందోళన**
**అధికారులపై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆగ్రహం**

**జడ్చర్ల,సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** అన్నదాతల ఆందోళనలు ఆగడంలేదు. యూరియా కోసం జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసును రైతులు మంగళ వారం ఉదయం ముట్టడించారు. వెంటనే వీడియో సరఫరా చేయాలం టూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి క్యాంప్ ఆఫీస్ వద్దకు చేరుకున్నారు. జడ్చర్ల కేంద్రంలోని ఆగ్రో సెంటర్-2 వద్ద యూరియా కోసం ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులతో మాట్లాడారు. మధ్యాహ్నం లోపే యూరియా రేక్ జడ్చర్ల కేం ద్రానికి చేరుకుంటుందని రైతులకు హామీ ఇచ్చారు. అనంతరం మధ్యాహ్నం జడ్చర్ల కేంద్రానికి వచ్చిన యూరియా రేక్‌ను జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయితో కలిసి పరిశీలించారు. జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రతి రైతు కోసం నేను కట్టుబడి ఉన్నానని, యూరియా సరఫరాలో ఎలాంటి అవకతవకలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, ఒక సెంటర్‌కి ఎక్కువ, ఇంకో సెంటర్‌కి తక్కువ అనే పరిస్థితి జరగదు. ఆగ్రో సెంటర్ - 2 దగ్గరకు వచ్చి మళ్లీ రైతులను కలిసిన ఎమ్మెల్యే, రెండు గంటల్లో యూరియా మీ సెంటర్ వద్దకు చేరుతుందని, అందరూ ప్రశాంతంగా ఉండి తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి సరిపడా యూరియా అందుతుందని స్పష్టంగా తెలిపారు.



డబల్ బెడ్ రూమ్ ఇళ్ల ను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

## 6న డబుల్ ఇండ్ల పంపిణీ

**ఎమ్మెల్యే బండ్లతో కలిసి ఇండ్లను పరిశీలించిన కలెక్టర్ సంతోష్**

**గద్వాల టౌన్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** ఈనెల వచ్చే 6న లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్‌ల పంపిణీకి సర్వం సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్‌లో స్థానిక శాసనసభ్యు లు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి డబుల్ బెడ్ రూమ్ పనుల పురో గతిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి డబుల్‌బెడ్‌రూమ్ గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చేయుచున్నందున, అన్నిహంగులతో ఏర్పాట్లను పూర్తిచేసి ప్రారం భోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి బ్లాక్ లో నీరు, విద్యుత్తు సదుపాయాలతో పాటు పారిశుద్ధ్య పనులు చేపట్టి గృహాలను తోరణాలతో అందంగా అలంకరించాలన్నారు. పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య పనులును చేపట్టాలని ఆదేశించారు.

## మార్కెట్ ధర ప్రకారం పరిహారం

**సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకుడు,**
**మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య డిమాండ్**




వినతి పత్రం సమర్పిస్తున్న భూనిర్వాసితులు

**నారాయణ పేట టౌన్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** మక్తల్,నారా యణపేట కోడంగల్ ఎత్తిపోతల పథకం వల్ల భూములు కోల్పోతున్న రైతులు, భూ నిర్వాసితులకు ప్రభుత్వం బహిరంగ మార్కెట్ ధరల కు అనుగుణంగా ఎకరాకు 35 లక్షల పరిహారం చెల్లించాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర సయ్య డిమాండ్ చేశారు. భూ నిర్వాసితుల - మిగతా4లో..

వివరాలు లోపలి పేజీల్లో..

# యూరియా మహాప్రభో..



జడ్చర్లలో యూరియా కోసం ధర్నా చేస్తున్న రైతులకు బీఆర్ఎస్ నాయకుల మద్దతు

- ఆగని ఆందోళన..తీరని ఆవేదన..
- ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నా పట్టించుకోని సర్కారు
- బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయాలు

**మహబూబ్‌నగర్ బ్యూరో,సెప్టెంబర్ 2,ప్రభాతవార్త :** అన్నదాతల ఆవేదనలు సర్కారుకు పట్టడం లేదు. రెండు వారాలకు పైగా ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఆందోళన చేస్తున్నా సమస్యకు పరిష్కారం చూపడం లేదు. యూరియా కావాలి మహాప్రభు అంటూ వేడుకుంటు న్న ఈరోజు రేపు అంటూ దాటవేస్తున్నారు తప్ప రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయడం లేదు.యూరియా కొరతకు తోడు ఒకే ఆధార్ కార్డుకు రెండు సంచుల యూరియా నిబంధన పెట్టడంతో రాత్రింబవళ్లు పడిగాపులు కాస్తున్నారు. దీంతో ఎక్కడి కక్కడ ఆగ్రో కేంద్రాలు పిఎసిఎస్ సెంటర్ల వద్ద రైతులు బారులు తీరుతున్నారు. చెప్పులను ఆధార్ కార్డులను లైన్‌లో ఉంచుతున్నారు. తిండి తిప్పలు మాని యూరియా కోసం పడిగా పుల్లు కాయల్సి వస్తుందని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాకు సుమారు లక్షా 40 వేల మెట్రిక్ టన్ల యూరియా అవసరమ్ ఉండగా కేవలం 80 వేల మెట్రిక్ టండ్ల యూరియా మాత్రమే ఇప్పటి కీ సరఫరా అయింది. సుమారు ఇంకా 60 వేల మెట్రిక్ టన్నుల యూరియా ఉమ్మడి జిల్లాకు సరఫరా కావాల్సి ఉంది. అయితే ఎందుకు భిన్నంగా అధికారు లు మాత్రం యూరియా అందుబాటులో ఉందని రైతు లకు సరిపడా సరఫరా చేస్తున్నామని చెబుతున్నారు.. మరోవైపు రైతులేమో యూరియా అందడం లేదని రోడ్లపైకి వచ్చి ధర్నాలు రాస్తారోకోలు చేస్తున్నారు..

**అధిక ధరలకు విక్రయాలు..**

జిల్లాలోని ప్రతీ ఎరువుల దుకాణానికి వారానికి ఒకసారి లారీ లోడ్ యూరియా వస్తున్నట్లు సమాచారం. దీన్ని వ్యాపారులు తమ దుకాణాల్లో దించకుండా, అనుమతి లేని గోడౌన్‌లలో నిల్వ చేస్తు న్నట్లు తెలుస్తున్నది. కొన్ని బస్తాలను మాత్రమే దుకా ణాల్లో ఉంచుతున్నారు. దీంతో యూరియా కావాలని దుకాణాలకు వెళ్తున్న రైతులకు స్టాక్ తక్కువగా ఉంద ని ఆ బస్తాలను చూపించి అధిక ధరలకు విక్రయి స్తున్నారు. రెగ్యులర్‌గా తమ వద్ద ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసే రైతులకు మాత్రం తక్కువ ధరకు ఇస్తున్నారు. ఆర్ఎస్‌కేలు, సహకార సంఘాలు యూరియా తెప్పించడం లేదని, పరిస్థితి ఇంత తీవ్రంగా ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయిస్తున్న రైతులు కాంప్లెక్స్ ఎరువులు కొంటేనే యూరియా, డీఏపీ ఇస్తామంటున్న వైనంఅధిక ధరలకు విక్రయంఅదును దాటిపోతుండడంతో అన్నదాతల్లో ఆందోళజిల్లాలో యూరియా లభించక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం రైతు సేవా కేంద్రాలు(ఆర్ఎస్‌కే), సహకార సంఘాల ద్వారా యూరియాను అరకొరగా సరఫరా చేయడంతో ఈ పరిస్థితి నెలకొంది. రైతుసేవా కేంద్రాల్లో 45 కిలోల యూరి యా బస్తా రూ.275కు అందిం చారు. అదే యూరియా బస్తాను ప్రైవేట్ వ్యాపారులు రూ.350 నుంచి రూ.400 వరకు అమ్ముతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో రైతులు అధిక ధర వెచ్చించి యూరియాను కొనుగోలు చేస్తున్నారు.

**ఉమ్మడి జిల్లాలో యూరియా అవసరం ఉన్నది, ఇప్పటికీ సరఫరా అయిన వివరాలు (మెట్రిక్ టన్నుల్లో..)**

| | | |
|---|---|---|
| మహబూబ్‌నగర్ | 38,784 | 21,376 |
| నాగర్‌కర్నూల్ | 34,942 | 21,103 |
| వనపర్తి | 19,011 | 15,003 |
| నారాయణపేట | 27,513 | 15,013 |
| జోగుళాంబగద్వాల | 21,000 | 5,800 |



ఖిల్లా ఘణపురంలో యూరియా కోసం రాస్తారోకో నిర్వహిస్తున్న బిఆర్ఎస్ కార్యకర్తలు

## సరిపడా యూరియా అందజేయాలి..

**రాస్తారోకో చేపట్టిన బిఆర్ఎస్ నాయకులు గంటల తరబడి వాహనాలు నిలిపి**

**ఖిల్లాగణపురం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** మండలంలోని రైతులకు సరిపడా యూరియా అందజేయాలని టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. దీంతో గణపురం మహబూబ్‌గర్ ప్రధాన రహదారి ఎక్కడికక్కడ వాహనాలు కిలోమీటర్ల కొద్దీ నిలిచిపోయాయి. ఈ సందర్భంగా వనపర్తి మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మారెడ్డి, తాజా మాజీ ఎంపీపీ కృష్ణా నాయక్ జెడ్పిటిసి సామ్యా నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ 10రోజులుగా యూరియా కోసం రైతులు పడరాని పాట్లు పడుతున్నారని ఒక్కోరైతుకు రెండు సంచులు మాత్రమే కేటాయిస్తూ ఇబ్బం దులకు గురి చేస్తున్నారని అధికార పార్టీకి చెందిన నాయకులు సింగిల్ విండో కార్యాలయంలో కూర్చుని తమకు కావలసినంత యూరియాను తరలించు కుని పోతున్నారని ఇలా జరిగితే సహించేది లేదని టిఆర్ఎస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. గణపురం మహబూబ్నగర్ ప్రధాన రహదారిపై దాదాపు 200 మందికి పైగా టిఆర్ఎస్ నాయకులు రైతులు కూర్చుని ధర్నా కార్యక్రమం చేపట్టారు. ట్రాఫిక్ జామ్ కావడంతో ఎస్సై వెంకటేష్ మండల వ్యవసాయ అధికారి మల్లయ్య ధర్నా జరుగుతున్న దగ్గరికి చేరుకుని రైతులకు నచ్చజెప్పి ప్రయత్నం చేశారు. మండలానికి ఇప్పటికి దాదాపు 1850 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశామని గతంలో కంటే ఎక్కువగానే యూరియా మండలానికి అందజేయడం జరిగిందని, వ్యవసాయ అధికారి అన్నారు. యూరియా ప్రతి రైతుకు వారపు రోజులలో అందజేయడానికి కృషి చేస్తామని చెప్పారు అధికార పార్టీకి చెందిన పలువురు నాయకులు పిఎసిఎస్ కార్యాలయం ను కాంగ్రెస్ పార్టీ కార్యాలయముగా మార్చి తమ ఇష్టారీతిగా యూరియా బస్తాలు కేటాయించుకుంటున్నారని దీనిని నిలిపివేయాలని హెచ్చరించారు. ఎస్సై తో పాటు మండల వ్యవసాయ అధికారి అలాంటి పొరపాట్లు జరిగితే తాము బాధ్యత తీసుకుని సరి చేస్తామని నచ్చజెప్ప డంతో ధర్నాను నిర్వహించారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షు లు కృష్ణయ్య, బాలీశ్వర్ రెడ్డి, శంకర్ గౌడ్. పీనా నాయక్, సురేందర్, మన్నెం గౌడ్, పలు గ్రామాలకు చెందిన రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు మూసాపేటకు ముఖ్యమంత్రి



ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న కలెక్టర్ విజేంద్రబోయి, ఎస్పీ డి.జానకీ



- ఉదయం 11:30 గంటలకు హెలికాప్టర్ ద్వారా రాక
- ఎస్.జి.డి.ఫార్మా కోజెంట్ టెక్నాలజీ రెండవ యూనిట్ ప్రారంభోత్సవానికి హాజరు
- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్, జిల్లా కలెక్టర్, ఎస్పీ

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 2 ప్రభాత వార్త :** మహబూబ్‌నగర్ జిల్లాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం రానున్నారు. మూసాపేట మండల కేంద్రం సమీపంలోని ఎస్ జి డి ఫార్మా కోజెంట్ టెక్నాలజీ రెండో యూనిట్ ప్రారంభోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఉదయం 11 గంటలకు బేగంపేట ఎయిర్పోర్ట్ నుంచి హెలికాప్టర్ ద్వారా బయలుదేరి 11:30 గంటలకు మూసాపేటకు చేరుకొని ఉన్నారు. 12.45 గంటల వరకు మూసాపేట్‌లో ఎస్‌జిడి ఫార్మా కంపెనీ ప్రారంభోత్సవంలో పాల్గొనున్నారు. ఏర్పాట్లు పరిశీలన... మూసాపేట మండలం వేముల గ్రామంలో ఎస్.జి.డి.ఫార్మా. కోజెంట్ టెక్నాలజీ రెండవ యూనిట్‌ను సెప్టెంబర్ 3 రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,ఎస్.పి.డి.జానకితో కలిసి పరిశీలించారు. హెలిపాడ్ ఏర్పాట్లు, మీటింగ్ ఏర్పాట్లు, సౌండ్ సిస్టం ఏర్పాట్లుప్రారంభ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. వైద్య ఆరోగ్య శాఖ అంబులెన్స్‌లు ఏర్పాటు చేయాలని, అగ్ని మాపక శాఖ అగ్నిమాపక వాహనం సిద్ధంగా ఉంచాలని సూచించారు. హెలిపాడ్ ఏర్పాట్లు పై ఆర్‌బి అధికారులను సూచ నలు చేశారు.ఎస్.పి. బం దోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం దేవర కద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి ఏర్పాట్ల ను పరిశీలించారు. కార్యక్ర మంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవె న్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహ రెడ్డి, డి.ఎస్.పి.వెంకటేశ్వర్లు, ఆర్.డి. ఓ.నవీన్ పాల్గొన్నారు. సీఎం షెడ్యూల్ ఉదయం 11 గంటల కు బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి హెలికాప్టర్ ద్వారా మూసాపేటకు బయలుదేరుతారు. ఉదయం 11:30 గంటలకు మూసాపేట చేరుకొని ఎస్జిడి ఫార్మా కంపెనీ వద్దకు చేరుకుంటారు. ఉదయం 12.45గంటల వరకు కంపెనీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు తిరిగి 12.45 గంటలకు హెలికాప్టర్ ద్వారా మూసాపేట్ నుంచి బయలుదేరుతారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

## కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలు..

4

- కాంగ్రెస్, బిజెపి కలిసే బిఆర్ఎస్‌పై కుట్రలు
- రైతులకు అండగా నిలిచి రాజులు చేసినందుకా కేసులు?
- అసమర్థ ప్రభుత్వాన్ని గద్దె దించాలి
- నాగర్‌కర్నూల్‌లో నిర్వహించిన బిఆర్ఎస్ ధర్నాలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి



## కాళేశ్వర నిర్మాణానికే లక్ష కోట్లు ఖర్చు కాలేదు..

**అవినీతి లక్ష కోట్లు ఎక్కడ జరిగింది**

- సీఎం, మంత్రులు, ప్రజలకు చెప్పాలి
- గోదావరి జలాలు తరలించే కుట్ర
- బిజెపి, రేవంత్ రెడ్డి, చంద్రబాబు కుమ్మకు
- 16 మంది ఎంపీలకు యూరియా తేవడం చేతకాలేదు
- బిఆర్ఎస్ హయంలో రైతులకు స్వర్ణ యుగం
- జడ్చర్ల ధర్నాలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు సి లక్ష్మారెడ్డి

4

## విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు..

- ఆస్తి పన్ను, నీటి బకాయిల వసూళ్లపై కఠిన ఆదేశాలు
- శిథిల భవనాల ఖాళీ, అక్రమ కనెక్షన్ల క్రమబద్ధీకరణపై దృష్టి
- శానిటేషన్, ఇంజనీరింగ్ పనుల పురోగతిపై స్పష్టమైన మార్గదర్శకాలు
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి ఆశించిన స్థాయిలో లేకపోవడంతో వార్డు అధికారులపై నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లాలోని 4 మున్సిపాలిటీల్లో ఇందిరమ్మ ఇండ్లు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, వనమహోత్సవం, వరదలు నష్టాలు, సీజనల్ వ్యాధులు, పారిశుధ్యం, నీటి సరఫరా, రెవెన్యూ పన్ను వసూళ్లు (డిమాండ్ వసూళ్లు), భవన నిర్మాణ అనుమతి, భూమి క్రమబద్ధీకరణ పథకం, రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, వీధి దీపాలు, జంతు జనన నియంత్రణ కేంద్రం, ఫిర్యాదులు, పలు అంశాలపై శానిటేషన్ ఇన్‌స్పెక్టర్, రెవెన్యూ విభాగం అన్ని విభాగాల మున్సిపల్ అధికారులు, సిబ్బంది, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయంతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశం నిర్వహించినారు. రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ తదితర ఒక్కో విభాగం వారీగా అమలవుతున్న కార్యక్రమాలను, సాధించిన ప్రగతిని సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ కలెక్టర్ మున్సిపల్ శాఖలతో సమావేశం నిర్వహించి అన్ని విభాగాల పనితీరును సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది తమ విధులు పట్ల మరింత చురుకుదనం కనబరిచి ప్రజా సేవల నాణ్యతను పెంచాలని సూచించారు. మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి ఆశించిన స్థాయిలో లేకపోవడంతో వార్డు అధికారులపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద లబ్ధిదారులకు ఇళ్లను త్వరితగతిన అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు. ఈ క్రమంలో ప్రస్తుతానికి కొనసాగుతున్న ఇండ్ల నిర్మాణ పనులు ఆలస్యమవుతున్న నేపథ్యంలో, సంబంధిత మున్సిపాలిటీ కమిషనర్లు, పట్టణ అభివృద్ధి అధికారులు మరియు ఇంజినీరింగ్ విభాగ సిబ్బంది తక్షణమే సమన్వయం చేసుకుని నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. లబ్ధిదారులు సమయానికి గృహాలను పొందేలా అవసరమైన నిధులు, నిర్మాణ సామగ్రి, సాంకేతిక సిబ్బంది సమీకరణపై దృష్టి పెట్టాలని సూచించారు. నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ మున్సిపల్ కమిషనర్లను ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని కలెక్టర్ కమిషనర్లను ఆదేశించారు. ఆర్థిక వనరులను బలోపేతం చేసేందుకు ఆస్తి పన్ను, నీటి చార్జీల వసూళ్లు సమర్థవంతంగా జరగాలని ఆయన ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నులను మాత్రమే కాకుండా పలు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పన్ను బకాయిలను కూడా పూర్తిగా వసూలు చేయాలని ఆదేశించారు. పారిశుధ్యంపై కూడా ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని కలెక్టర్ అన్నారు. ప్రతిరోజూ ఉదయం వేళల్లో శానిటరీ ఇన్స్పెక్టర్లు, పారిశుధ్య సిబ్బంది క్షేత్రస్థాయిలో విధుల్లో ఉండి, పక్కాగా హాజరు నమోదు చేసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఇంటికి చెత్త సేకరణ సమర్థవంతంగా జరిగేలా పర్యవేక్షించాలన్నారు. రోడ్లపై చెత్త పేరుకుపోకుండా పర్యవేక్షణ వ్యవస్థను బలపరచాలని సూచించారు. తాగునీటి సరఫరా అంశంలో ఎక్కడా కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హెచ్చరించారు. అవసరమైతే ట్యాంకర్ సౌకర్యాలు, అదనపు నిల్వ సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇంజనీరింగ్ విభాగంలో కొనసాగుతున్న పనులు ఏ దశలో ఉన్నాయో ఖచ్చితంగా సమీక్షించి త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. మున్సిపల్ విభాగాలు ప్రజా సేవలందించడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పన్నుల వసూళ్లు, నీటి సరఫరా, శానిటేషన్, భవన అనుమతులు, అభివృద్ధి పనులు వంటి ప్రతి అంశంలో సమర్థతతో ముందుకు సాగాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## అధికారులు అంకితభావంతో పని చేయాలి

### అదనపు కలెక్టర్, కిమ్యా నాయక్

**అమరచింత సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** అధికారులు ప్రజా సమస్యలు పరిష్కరిం చడంలో అంకితభావంతో పనిచేయాలని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్, కిమ్య నాయక్ కోరారు. మంగళవారం అమర చింత మండలంలోని తహసిల్దార్ కార్యా లయం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అదనపు కలెక్టర్, రికార్డులను పరిశీలించారు. పెండింగ్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను వెంటనే పరిష్క రించాలని జిల్లా అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ దరఖాస్తులను పరిశీలించారు. పేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం వివాహాలకు ఆర్థిక సహాయం తోడ్పడుతుందని అలాంటి దరఖాస్తులను పెండింగులో పెట్టకుండా త్వరగా పరిష్కరించాలని ఆయన అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్, రవికుమార్, డిప్యూటీ తహసిల్దార్ నాయక్ పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్

## బిఆర్ఎస్ కార్యకర్తలను పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

**ఖిల్లా గణపురం సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** మండలంలో పలువురు టిఆర్ఎస్ కుటుంబ సభ్యులను మాజీమంత్రి నిరంజన్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. మండల కేంద్రంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్లేష్ తండ్రి మరణించిన విషయం తెలుసుకుని ఆయన కుటుంబాన్ని ఓదార్చారు. అనంతరం మండల కేంద్రంలో గొడుగు సత్యం తల్లి ఇటీవల మర ణించడంతో వారి కుటుంబాన్ని కూడా పరామర్శించారు. అక్కడి నుండి గట్టి గాడిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దేవేందర్ తండ్రి ఇటీవల అనారోగ్యానికి గురైన విషయాన్ని తెలుసుకుని వారి స్వగ్రామానికి వెళ్లి పరామర్శించారు. మాజీమంత్రి వెంబడి తాజా మాజీఎంపీపీ కృష్ణనాయక్, మాజీ మార్కెటింగ్ చైర్మన్ లక్ష్మారెడ్డి, రాళ్ల కృష్ణయ్య, సామ్యా నాయక్, సురేందర్, బాలీశ్వర్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, బాల ఆంజనేయులు, శంకర్ గౌడ్, శేషయ్య, సత్తిరెడ్డి, గుంటి రాములు, కప్పేట శీను, గుంటి శీను,, కృష్ణారెడ్డి పలు గ్రామాలకు చెందిన టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



గొడుగు సత్యం కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ మంత్రి

## వేతనం రూ.18వేలు అందజేయాలని డిమాండ్

**ఉప్పునుంతల, సెప్టెంబరు 2 ప్రభాతవార్త :** తెలంగాణ ఆశా వర్కర్స్ అండ్ హెల్పర్స్‌కు నెలకు 18 వేల వేతనం అందజేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రమైన ఉప్పునుంతలలో సిఐటియు ఆధ్వ ర్యంలో మండల స్థాయిలో ఆశా కార్యకర్తలు, అండ్ హెల్పర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్‌సిఐటియు మండల కార్యదర్శి చింతల నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశావర్కర్లకు, అండ్ హెల్పర్లకు నెలకు రూ.18వేల వేతనం అందజేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 50లక్షలవరకు ఇన్సూరెన్స్, ప్రమోషన్ రిటైర్డ్ బెనిఫిట్స్ అందజేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల స్థాయిలో ఆశా వర్కర్ల కార్యవ ర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆశా వర్కర్ల మండల నూతన అధ్యక్షురాలుగా కాట్రావత్ అనూ ష, ప్రధాన కార్యదర్శిగా హేమలత, కోశాధికారిగా విజయ, ఉపాధ్యక్షులుగా సాలమ్మ, సహాయ కార్యదర్శిగా గెలువమ్మ, కమిటీ సభ్యులుగా నర్మద, శ్రీ మాతమ్మ, కెస్లి, అలివేలు, లక్ష్మీ ్మ, సుగుణమ్మ, పార్వతమ్మ, ప్రమీలతో పాటు 20 నుంచి ఎన్నుకున్నారు.



ఆశా కార్యకర్తల మండల స్థాయి కార్యవర్గం ఎన్నిక

## యూరియా కోసం రోజంతా రైతుల పడిగాపులు

### యూరియా సరఫరాపై సంబంధిత అధికారుల నిర్లక్ష్యం

**బాలానగర్, సెప్టెంబరు 2 ప్రభా తవార్త :** బాలానగర్ మండలంలో యూరియా లభించక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం లేవగానే తమ పొలాలకు వెళ్లకుండా, బాలానగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం వద్దకు చేరుకుంటున్నారు. వరుసలో నిలబడి యూరియా ఎప్పుడు వస్తుందోనని ఎదురుచూస్తున్నారు. సంబంధిత అధికారుల నుంచి యూరియా లభిస్తుందా, లేదా అనే సమాచారం లేకపోవడంతో, రైతులు రోజంతా వ్యవసాయ సహకార కేంద్రం వద్ద పడిగాపులు కాస్తున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పంటలు సాగు చేసి యూరియా కోసం, పొలం పనులు చేసుకోకుండా తిండి తిప్పలు మానేసి రోజంతా వరుసలో నిలబడుతున్నామని, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు ఎవరు తమ గోడు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే తాము సాగు చేసిన పంటకి యూరియా లేక పంట దిగుబడితగ్గే అవకాశం ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి, తగినంత యూరియా సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకొని, తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.



వ్యవసాయ సహకార సంఘం వద్ద పడిగాపులు కాస్తున్న రైతులు

## బీసీలను గౌరవించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే

**బిజినేపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** బీసీలకు కాంగ్రెస్ పార్టీ అధిక ప్రాధాన్యమిస్తూ చట్ట సభలో బీసీలు గౌరవించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కేటి తిరుపతయ్య అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో తీర్మానం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని చెప్పారు. బీసీలకు 42 శాతం కల్పించేందుకు గాను స్థానిక సంస్థల్లో 50 శాతంగా ఉన్న రిజర్వేషన్ల పరిమితిని తొలగించేందుకు పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 285 (ఏ)ను సవరించినట్లు చెప్పారు. అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలకు ధన్యవాదాలు తెలిపారు. బలహీన వర్గాల మేధావులు తమ ప్రయత్నాన్ని గుర్తించాలని కోరారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం బీసీలంతా కృషి చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పార్టీ కనిపిస్తుందని ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో మాజీ సర్పంచ్ గంగన మోని తిరుపతయ్య, రామన్ గౌడ్, నరేందర్ గౌడ్, లవకుశ, వాల్యానాయక్ బాలపీరు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరత తీర్చాలంటూ గణపతి విగ్రహానికి వినతి

**ఆత్మకూర్ సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా రైతుల ఎదుర్కొంటున్న యూరియా సమస్యను తీర్చి రైతులను ఆదుకోవాలనితో మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని గణపతి విగ్ర హానికి టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. గడచిన 20 రోజులుగా ఆత్మకూర్ సబ్ డివిజన్ పరిధిలో సైతం రైతులు యూరియా దొరకక రోజుల తరబడి పిఎసిఎస్ మరియు ఆగ్రోటెక్‌కార్యాలయాల ముందు రైతులు పడిగాపులు కాస్తున్న అటు ప్రభుత్వాధికారులుగాని ఇటు ప్రజాప్రతినిధులుకానీ యూరియా కొరత తీర్చడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆత్మకూరు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవికుమార్ యాదవ్ ఆత్మకూర్ పట్టణ పార్టీ అధ్యక్షులు జానకి రాములో తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి జ్ఞానోదయం కలగజేసి యూరియా కొరత తీర్చే విధంగా ఇతబోధ చేయాలంటూ గణపతి విగ్రహానికి వినతిపత్రం అందజేయడం పట్ల పలువురు విశేషంగా చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కోటేశ్వర్,, బంగారు శ్రీనివాసులు, సోంబాబు, కొత్త బోయ శేఖర్, వెంకటేష్ తదితరులతో పాటుగా పలువు నాయకులు పాల్గొన్నారు.



గణపతి విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# దివంగత వైఎస్ఆర్‌కు ఘనంగా నివాళులు

**ఉప్పునుంతల, సెప్టెంబరు 2 ప్రభాతవార్త :** స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఉప్పునుంతలలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ ప్రతి గుండెలో శాశ్వతంగా నిలిచిన నేతని, ఉచిత కరెంటు, సాగునీరు కోసం పాటుపడ్డ మహనీయుడని ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించిన వెంటనే వ్యవసాయ సాగుకు ఉచిత కరెంటు కు ఫైల్ పై సంతకం పెట్టడం రైతుల పాలిట వైయస్సార్ నిలిచిపోయారన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ఇందిరమ్మ రాజ్యం, ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, శ్రీఉమామహేశ్వర దేవస్థానకమిటీ డైరెక్టర్ బొల్లెలక్ష్ ్మయ్య, మండల బిసి సెల్ మండలఅధ్యక్షుడు మడ్డి తిరుప తయ్యగౌడ్, యూత్ కాంగ్రెస్‌అధ్యక్షుడు మేడమోని భాస్కర్, పాత్కు ల రామచంద్రయ్య, కొత్త అచ్చుతారెడ్డి, మేకల రామచంద్రయ్య, సి హెచ్ తిరుపతయ్య, ఎస్సీ సెల్‌మండల అధ్యక్షుడు సిహెచ్ శ్రీనివాసు లు, నామని తిరుపతయ్య, మాజీ వార్డు సభ్యుడు బాల్ రాం నాయక్, డొంక వెంకటయ్య, కట్ట శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం**

**నవాబుపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని మాజీ డిసిసి అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నవాబుపేట మండల కాంగ్రెస్ నాయకులు మాజీ డిసిసి అధికార ప్రతినిధి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డా.వైయస్ రాజశేఖర్‌రెడ్డి రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కృషిచేశారన్నారు. విద్య, వైద్య, రంగాలలో వైయస్ఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి పేదలకు అండగా ఉన్నారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు**

**బిజినేపల్లి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైయస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రానికి రైతులకు ఎన్నో సేవలందించిన గొప్ప మహనీయుడు వైఎస్ రాజశేఖరరెడ్డి అని కొనియాడారు. ఆరోగ్యశ్రీ పథకం ఇందిరమ్మ ఇండ్లు ఉచిత కరెంట్, రైతు రుణమాఫీ ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజల కోసం ప్రవేశపెట్టారని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ చేసి రేవంత్ రెడ్డి వైఎస్సార్ అడుగు జడల్లో నడిచారని అన్నారు. కార్యక్రమంలో మిద్దె రాములు, కేటి తిరుపతయ్య, మలిశెట్టి వెంకటస్వామి, తిరుపతయ్య, రాములు పరశురాములు ముక్తార్‌వాల్య, నజీర్, ఈశ్వర్, నరేందర్‌గౌడ్, చంద్రగౌడ్ శేఖర్, పాషా తదితరులు పాల్గొన్నారు.

**ఆదర్శపాలన అందించిన మహనీయుడు వైయస్సార్**

**అమరచింత సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** అభివృద్ధి సంక్షేమం సమన్వయంతో దేశానికే ఆదర్శ పాలన అందించిన మహనీయుడు మాజీ ముఖ్యమంత్రి దిగంత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు అరుణ్ కుమార్, కేజీ మహేందర్ రెడ్డి అన్నారు. అమరచింత మండలంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగాఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వైయస్ రాజశేఖర్ రెడ్డి హాయంలో సబ్బండవర్గాలకు సంక్షేమ పథకాలు అందించి పేదల గుండెల్లో వైయస్సార్ చిరస్మరణీయుడుగా ఆదర్శంగా నిలిచారని వారు అన్నారు. వైయస్సార్ ఆశయ సాధనం కోసం కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమానికి పాటుపడుతుందని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమ పార్టీ అని రైతులు కార్మికులు మేధావులు ప్రజలు ఆదరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ డైరెక్టర్లు శ్యాం కుమార్, విష్ణు, మాజీ ఎంపిటిసి తిరుమలేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏకే వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు లక్ష్మీ ్మకాంతరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ తోఫిక్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాకేష్ గౌడ్, నరేష్, కన్నా, హరీష్ నాయక్, పాషా, దేవరాజ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



ఉప్పునుంతలలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**వైయస్సార్ పథకాలకు చిరస్థాయిలో గుర్తింపు**

**పెబ్బేరు, సెప్టెంబరు 2 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణంలో మండల కాంగ్రెస్, పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సుభాష్ చౌరస్తాలో వైయసార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఘనంగా వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి పథకాలు చిరస్థాయిలో గుర్తింపు ఉండిపోతాయని 108 అంబులెన్స్ సర్వీస్‌లు ప్రవేశపెట్టి మనిషికి అత్యవసర వైద్య సేవలు అందించిన గొప్ప నాయకుడు వైయస్సార్, అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్తు, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ, ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చేసి ఎంతోమంది విద్యార్థులకు విద్యా పరమైన చేతన అందించి మహా నాయకుడని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కార్పాకుల వెంకట రాములు, నాయకులు సురేందర్ గౌడ్, వెంకటేష్ సాగర్, దయాకర్ రెడ్డి, పురురమణ, సర్వేష్, షకీల్, శివసాయి, సత్యనారాయణ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, పండెం కృపాకర్ రెడ్డి, రాంపురంసహదేవుడు, భాను ప్రకాష్ రెడ్డి, నరసింహనాయుడు, రణధీర్ రెడ్డి, ముస్తాక్ తదితరులు పాల్గొన్నారు.



బిజినేపల్లిలో వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు



నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



వైయస్సార్ రాజశేఖర్ రెడ్డికి నివాళులర్పిస్తున్న మండల కాంగ్రెస్ నాయకులు

## కాళేశ్వరం నివేదికపై బిఆర్‌యస్ నాయకుల నిరసన

### బిఆర్‌యస్ పార్టీ పై కాంగ్రెస్, బీజేపీలు కుట్రలు చేస్తున్నాయని మండిపాటు

**గద్వాల టౌన్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు పై ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై గద్వాల పట్టణంలో బిఆర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు వెల్లువెత్తాయి. బిఆర్ యస్ పార్టీ పై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కుట్రలు చేస్తున్నాయనీ గద్వాల నియోజకవర్గ బిఆర్ యస్ పార్టీ ఇంచార్జీ బాసు హనుమంతు నాయుడు మండిపడ్డారు. మంగళవారం బాసు హనుమంతు నాయకత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి పట్టణంలోని కృష్ణవేణి చౌక్ లో కాళేశ్వరం ప్రాజెక్టు పై ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక తప్పుల తడకగా వుందని నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేస్తు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఖబర్దార్ రేవంత్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ కాళేశ్వరం పై కాంగ్రెస్, బీజేపీల నాటకాలను ప్రజలు గమనిస్తున్నారనీ, కెసిఆర్ పై విచారణ అంటేనే తెలంగాణ రైతంగాన్ని అవమానించినట్లే అని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ బీజేపీ పార్టీలు చేస్తున్న కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టును చూసి కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఓర్వలేకపోతున్నాయని, తెలంగాణ ప్రాజెక్టుల నీటిని ఆంధ్రప్రదేశ్ కు తరలించడానికి చంద్రబాబు శిష్యుడు రేవంత్ రెడ్డి, కేంద్రంలోని నరేంద్రమోదీ దగా చేస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణను సీబీఐకి అప్పగించే కుట్రను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కేసీఆర్ ను బద్నాం చేయడానికి రోజుకో మాటతో కమిషన్ల పేరిట రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణకు గర్వకారణమని, గోదావరి జలాలను ఎత్తిపోసి లక్షల ఎకరాలకు సాగునీరు అందించిన చరిత్ర కేసీఆర్ దేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ పై ఎన్ని కుట్రలు చేసిన ఎదుర్కొనేందుకు సిద్ధంగా సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకట రాములు, చక్రధర్ రావు, మోనేష్, జి.రాఘవేంద్ర రెడ్డి, ఆతుకూరి రెహమాన్, గంజిపేట రాజు, శ్రీనివాస్ గౌడ్, రాజారెడ్డి, బీచుపల్లి, సోమశేఖర్ రెడ్డి, వెంకటేష్ నాయుడు, జాంపల్లి భరత్ సింహారెడ్డి, ఎస్.రాము నాయుడు, శ్రీ రాములు, చక్రిధర్ రెడ్డి, బాసు గోపాల్, రాయపురం వీరేష్, ఆటో ముక్బుల్, ఎండి. మాజ్, కిష్టప్ప, రామకృష్ణ ముదిరాజు, తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు.



రోడ్డుపై బైఠాయించి ధర్నా చేస్తున్న బిఆర్‌యస్ నాయకులు

## స్కాలర్‌షిప్ రియాంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 2 ప్రభాతవార్త :** జిల్లా కేం ద్రంలో పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్‌షిప్ ఫీజు రీయాంబ ర్స్‌మెంట్ విడుదల చేయాలంటూ వేలాది మంది విద్యార్థులతో న్యూ టౌన్ నుండి తెలంగాణ చౌరస్తా వరకు భారీ ప్రదర్శన నిర్వహించామని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రశాంత్, భరత్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రూ. 8250 కోట్ల స్కాలర్షిప్, రియాంబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని వారు తెలిపా రు. చాలామంది విద్యార్థులు స్కాలర్‌షిప్‌లపై ఆధారపడి చదువుతున్నారని స్కాలర్‌షిప్ రాకపోవడంతో విద్యార్థులు విద్యకు దూరమైన పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తుందని అన్నారు. ఈ మధ్యకాలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు చదువుకోవడానికి ముందుకు వస్తున్నారని తెలిపారు. స్కాలర్షిప్, రియాంబర్స్‌మెంట్ రాకపోవడంతో విద్యార్థులు చదువుకు దూరం కావడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి ఏర్పాటు చేయాలని అన్నారు. అదేవిధంగా అద్దె భవనంలో నడుస్తున్న గురుకులాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలి. కేజీబీవీ పాఠశాలలో సీసీ కెమరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఏఎన్ఎం పోస్టులు భర్తీ చేయాలని అన్నా రు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని అన్నారు. మండల కేంద్రాలలో రెగ్యులర్ ఎంఈఓ అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని వారు ఆరోపించారు. అసెంబ్లీ సమావేశంలో నూతన విద్యా విధానాన్ని రద్దు చేస్తున్నామని తీర్మానం చేయాలని వారు తెలిపారు. లేనిచో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ప్రభుత్వం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనాథ్, రమేష్, నాయకులు ఈశ్వర్, సాయి, మణికంత, హేమలత, జ్ఞాపిక, నవ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రదర్శన నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు

## ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కలెక్టరేట్ ముందు విద్యార్థుల ఆందోళన...!

**వనపర్తి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త :** పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి, విద్యారంగ సమస్యలు పరి ష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు బైఠాయించి ఆందోళన చేపట్టడం జరిగింది. ఈ ఆందోళన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని అన్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారిన విద్యారంగం అభివృద్ధి కావడంలేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా 8000 కోట్ల రూపాయలను ప్రభుత్వం స్కాలర్షిప్, ఫీజు రియాంబర్స్మెంట్ పెండింగ్లో ఉంచింది. రాష్ట్ర ముఖ్యమంత్రి విడతల వారీగా విద్యార్థుల స్కాలర్షిప్లను విడుదల చేస్తామని అనేక వేదికల ముందు చెప్పారని ఆచరణలో అది నిలబెట్టుకోలేదని విమర్శించారు. వనపర్తి జిల్లాలో గురుకులాలకు సొంత భావనలు నిర్మించాలని నూతనంగా ఏర్పడ్డ మండలాల్లో జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చిన్నంబావి మండల కేంద్రంలో కనీసం ప్రైమరీ స్కూల్ కూడా లేని దుస్థితి ఉంది అన్నారు. పెరిగిన మెస్ కాస్మొటిక్ చార్జీలను ప్రభుత్వం అమలు చేయడం లేదని అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం దృష్టి సారించాలని లేనియెడల పెద్ద ఎత్తున విద్యార్థులను సమీకరించి ఆందోళన పోరాటాలకు పిలుపునిస్తామని అన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన పత్రాన్ని కలెక్టరేట్ ఏఓకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వీరన్న నాయక్, రాజావర్ధన్, హరీష్, ఉదయ్, విశాల్ విద్యార్థులు పాల్గొన్నారు.



కలెక్టర్ ఏవోకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు



అన్నప్రసాద వితరణ చేస్తున్న దృశ్యం

## గణపతి ఉత్సవాల్లో అన్న ప్రసాద వితరణ

**కృష్ణ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లాలోని, కృష్ణ మండలం గుడేబల్లూరు గ్రామంలో గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎస్ఎస్ఎల్వి యూత్ వినాయకుడి మండపం దగ్గర దాతలు చెవిటోళ్ల మల్లేష్ అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. స్థానిక భక్తులు భారీ ఎత్తున అక్కడికి తరలివచ్చి గణేశుడిని దర్శనం చేసుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో గ్రామ పెద్దలు, చిన్నలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మండల స్థాయిలో ఓటరు జాబితాపై ముసాయిదా విడుదల

**ఉప్పునుంతల, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** రాష్ట్ర ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయిలో ఓటరు జాబితాపై ఎంపిడిఓ మోహన్‌లాల్ ఆధ్వర్యంలో ముసాయిదా విడుదల చేశారు. గత నెల 27న గ్రామపంచాయతీల వారిగా ఓటర్ లిస్టు ముసాయిదాను విడుదల చేశారు. మండల స్థాయిలో మంగళవారం ఓటర్ జాబితా ముసాయిదాను విడుదల చేశారు. విడుదల చేసిన వారిలో ఎంపిడిఓ మోహన్‌లాల్, మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీల కంప్యూటర్ ఆపరేటర్లు బొజ్జ స్వప్న, దెంది స్వరూప, శోభ, కార్యాలయం సిబ్బంది శేఖర్, సౌమ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వయోజన విద్య కోసం అందరూ కృషి చేయాలి

### పెబ్బేరు మండల విద్యాధికారి జయరాములు



శిక్షణ సమావేశంలో మాట్లాడుతున్న మండల విద్యాధికారి

**పెబ్బేరు, సెప్టెంబరు2 ప్రభాతవార్త:** పెబ్బేరుపట్టణంలో జడ్పీహెచ్ఎస్ బాలికల హైస్కూల్లో వయోజన విద్యపై ఉల్లాస్ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి పెబ్బేరు మండల విద్యాధికారి యస్. జయరాములు మాట్లాడుతూ వయోజన విద్య కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, విద్య ఉంటేనే మనిషికి విలువ ఉంటుందని, విద్యకు వయసుతో సంబంధం లేదని, కాబట్టి గ్రామాలలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వయోజన విద్య కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో స్థానిక జిహెచ్ఎం విజయలక్ష్మి ్మ, రిసోర్స్ పర్సన్స్ బి.రవికుమార్, బి.దుర్గాప్ర సాద్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వివోఏలు, ఆర్ పిలు, తదితరులు పాల్గొన్నారు.

## మా ఇల్లు కూల్చకండి సారు..


కలెక్టర్‌తో మాట్లాడుతున్న మహాదేవుడు కుటుంబ సభ్యులు

**అలంపూర్ సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** మా ఇల్లు కూల్చావొద్దని జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పచర్ల గ్రామానికి చెందిన మహాదేవుడు కుటుంబ సభ్యులతో పాటు కలెక్టర్ కార్యాలయం ఎదుట బోరుమని మంగళవారం ఏడ్చు కుంటూ తన కుటుంబంతో తన ఇల్లును కూల్చకండి అని పోరుమని ఏడుస్తూ కలెక్టర్‌ను వేడుకున్నారు.గత కొంతకాలం గా రాజకీయ కుట్రల చేత ప్రభుత్వ అధికారులు పచ్చర్ల దళిత మహాదేవుడు ఇల్లు కూల్చేస్తామని బెదిరిస్తూ ఉన్నారు.అని తెలిపారు. మహాదేవుడు కుటుంబానికి 1999 సంవత్సరంలో ఇల్లు హక్కు దారుడుగా 2 కుంటల స్థలము వడ్డేపల్లి ఎమ్మార్వో ఇంటి పొజిషన్ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. అని అన్నారు. పచ్చర్ల గ్రామంలో స్థానికులుగా గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు చేయడం జరిగింది అని అన్నారు. అయితే కొద్ది కాలంగా స్థానికులకు కుట్రలతో ఆ కుటుంబాన్ని అధికారుల చేత కాళీ చేయాలంటూ అవమానాకు గురి చేస్తున్నారన్నారు.ఈ సంద ర్భంగా బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఆర్.ఎస్. పి.టిం సభ్యులను అభినందించారు. బాధిత కుటుంబంలో పచ్చర్ల దళిత మహాదేవుడు సావే శరణం అంటూ తన కుటుంబ సభ్యులతో కలెక్టరేట్ వద్ద తన గోడును వివరించాడు జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ కుమార్,మహాదేవుడు కుటుంబానికి న్యాయం చేస్తామని బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.పి టీం మహేష్ గారు,శ్రీనివాసులు ఆర్ఎస్పీ అభిమానులు కృష్ణ రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ బంద్ విజయవంతం

**వనపర్తి రూరల్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** బిజెపి నాయకుల అక్రమ అరెస్టులు, కేసులు నిర సిస్తూ బిజెపి పార్టీ బంద్ పిలుపు నివ్వడంతో వర్తక వాణిజ్య సంఘాలు, విద్యాసంస్థలు, కళాశా లలు మర్చంట్ అసోసియేషన్, బులియన్ మర్చంట్, పలు కళాశాల, స్కూళ్లు స్వచ్ఛందంగా బందును పాటించారు. వనపర్తి పట్టణ బంద్ ఉద్దేశించి వనపర్తి జిల్లా బిజెపి అధ్యక్షులు డి.నారా యణ మాట్లాడుతూ వనపర్తి పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలను, కాంగ్రెస్ పార్టీ కార్యాల యంగా మార్చి వారి కార్యకలాపాలను భారత ప్రధాని నరేంద్ర మోడీ శవయాత్ర చేసి దిష్టిబొమ్మ దహనం చేసిన వారిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు ఫిర్యాదు చేయగా ఎటువంటి కేసు నమోదు చేయలేదని అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తిని అనుచిత వ్యాఖ్యలు చేసిన నిరసనగా రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడంతో బిజెపి నాయకులఅరెస్టు చేసి, అక్రమకేసు నమోదు చేయడం ఏంటని ప్రశ్నించారు. ఈ కార్యక్ర మంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, పెద్దిరాజు, కల్పన, జిల్లా ఉపాధ్యక్షులు బాశెట్టి శ్రీనివాసులు, మొరార్జీ నాయక్, బాబురావు, పద్మ, కుమారస్వామి, సీతారాములు, జిల్లా కార్యదర్శి రామ్‌రెడ్డి, కాటమోని కృష్ణ గౌడ్, శివారెడ్డి, జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఖలీల్, జిల్లా పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సూగుర రాములు, దంతోజ్ నవీన్, తన ఉపాధ్యక్షులుఉందకోటి అంజి, రాయన్న సాగర్, విజయ్, కడమంచి శివ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడికి మాజీ మంత్రి ప్రత్యేక పూజలు


అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

**జడ్చర్ల, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు డివి రావునగర్ కాలనీలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద మాజీ మంత్రి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి భక్తులకు కాలనీవాసులకు అన్నం వడ్డించారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని వేడుకున్నారు.కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కొడగల్ యాదయ్య, కౌన్సిలర్ ఉమాశంకర్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మీ, నాయకులు హాఫీజ్ శ్రీకాంత్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## వర్షాకాలం వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**పెబ్బేరు, సెప్టెంబరు2 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశముల మేరకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారము 8వ వార్డులో డెంగ్యూ మలేరియా వ్యాదుల నివారణ అవగాహన డ్రైడే ఫ్రైడే కార్యక్రమాలను ఇంటింటికీ తిరిగి నిర్వహించడం జరిగినది. ఈ విషయమై మునిసిపల్ కమిషనర్ ఖాజా అరీఫుద్దీన్ మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో కుండలలో ,టైర్‌లలో,కూలర్‌లలో,పూలకుండిలలో నీరునిల్వ లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. డెంగ్యూ మలేరియా వ్యాదులను అరికట్టుడ మనందరి భాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమలలో ఆరోగ్య సహాయకుడు రాజశేఖర్, వార్డు అధికారులు పరమేష్, జవాన్ రాజు, మున్సిపల్ సిబ్బంది, ఆశ వర్కర్లు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి




**బిజినేపల్లి, సెప్టెంబరు2 ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ కార్మికులకు గత రెండు నెలలుగా పెండిం గ్లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని కెవిపిఎ జిల్లా ఉపాధ్యక్షులు గుంపల్లి అశోక్ డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు వేస్తామని చెబుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు నెలల వేదనాలు పెండింగ్లో పెట్టడం దుర్మార్గమని అన్నారు. అర్హులైన కారోబార్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాములు, చంద్రశేఖర్, గ్రామపంచాయతీ కార్మికులు జస్వంత్, రామకృష్ణ, రమేష్, లక్ష్మమ్మ ఎల్లమ్మ, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో తుది ఓటర్ జాబితా విడుదల

**ఇటిక్యాల సెప్టెంబర్2, ప్రభాతవార్త:** రాష్ట్ర ఎన్నికల కమిషన్ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం తుది ఓటర్ జాబితా ముసాయిదా ను పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో విడుదల చేశారు. గత నెల 28వ తేదీన గ్రామ పంచాయతీలలో ఓటర్ జాబితా డ్రాఫ్ట్ ను విడుదల చేయగా 29. 30వ తేదీ ఓటర్ల ద్వారా అభ్యంతరాలను స్వీకరించారు. ఇటిక్యాల మండలంలో 14 పంచాయతీలకు గాను 7 గ్రామాలలో 69 మంది ఓటర్ల నుండి అభ్యంతరాలు రాగా ఆ అభ్యంతరాలను పరిశీలించి ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లను అదే వార్డులో నమోదు చేశారు. ఎర్రవల్లి మండలంలో 15 పంచాయతీలకు గాను 8 గ్రామాల్లో 8మంది అభ్యంతరాలు రాగా అభ్యంతరాలను పరిశీలించి ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లను అదే వార్డులో పొందు పరిచినట్లు ఎంపీడీవోలు అబ్దుల్ సయ్యద్ ఖాన్. మహమ్మద్ అజార్ మొహియుద్దీన్ తెలిపారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు సర్పంచు వార్డు మెంబర్లకు సంబంధించి మంగళవారం విడుదల చేసిన తుదిఓటర్ జాబితా ప్రకారం ఎన్నికలు జరగనుండగా ఇందులో ఉన్నఓటర్లు ఓటుహక్కు వినియోగించుకోనున్నారు.మంగళవారం పుటాన్ దొడ్డి గ్రామపంచాయతీలో ఎంపీడీవో అబ్దుల్ సయ్యద్ ఖాన్. పంచాయతీ కార్యదర్శి వెంకట్ నారా యణ. గ్రామస్తుల ఆధ్వర్యంలో తుది ఓటర్ జాబితా ముసాయిదాను విడుదల చేశారు. అలాగే ఇటిక్యాలమండల కేంద్రంలోని ఎంపీడీవోకార్యాలయంలో ఎంపీడీవో మహమ్మద్ అజార్ మొహి యుద్దీన్. సూపర్‌డెంట్ జయరాములు.స్థానిక పంచాయతీ కార్యదర్శిరమేష్. కంప్యూటర్ ఆపరేట ర్లు రాజవర్ధన్‌గౌడ్. భార్గవ్ రెడ్డి. సిబ్బంది కలిసి ఓటర్ జాబితా ముసాయిదా ను విడుదల చేశారు.


తుది ఓటరు జాబితాను విడుదల చేసిన ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి

## ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

### వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి


వైద్య అధికారులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి, సెప్టెంబరు2 ప్రభాతవార్త :** వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం ఉదయం వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఆసుపత్రిలో డ్రైనేజ్ పైప్ లైన్లు మార్చడము సిసి రోడ్లు వేయడం వంటి పనులు త్వరగా పూర్తిచేయాలని వైద్య విభాగం ఎఈ ను ఆదేశిం చారు. ప్రభుత్వ ఆసుపత్రి మొత్తాన్ని కలియ తిరిగిన కలెక్టర్ పరిసరాల పరిశుభ్రతతో పాటు దివ్యాంగులకు సదరం క్యాంపు ఏర్పాటుకు అవసరమైన గదులను అన్వేషించారు. ఆసుపత్రి వెనక భాగంలో సదరం క్యాంపు ఏర్పాటుకు గదులు సిద్ధం చేయాలని అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు ప్రతిపా దనలు సిద్ధం చేసి ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. అదే విధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రస్తుతం పనిచేస్తున్న డయాలసిస్ సెంట రును మాతా శిశు ఆరోగ్య కేంద్రం వద్ద నూతనంగా నిర్మించిన క్రిటికల్ కేర్ యూనిట్‌కు మార్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కేటరాక్ట్ సర్జరీలు ఎన్ని నిర్వహించారు అని వివరాలు అడిగారు. కంటి వైద్య ప్రొ॥ డా. శ్రీధర్ వివరిస్తూ ఫిబ్రవరి, 2025 నుండి ఇప్పటి వరకు 103మేజర్ శాస్త్రచికిత్సలు, 113 మైనర్ సర్జరీలు నిర్వహించినట్లు వివర్శించారు. స్పందించిన కలెక్టర్ జిల్లాలో కేటరాక్ట్ సమస్యతో బాధపడుచున్నవారందరికీ శస్త్రచికిత్సలు నిర్వహించాలని సూచించారు.అదేవిధంగా జిల్లాలో 19,700 మంది మధుమేహం వ్యాధితో బాధపడుచున్న వారిని గుర్తించడం జరిగిందని, మధు మేహం ఉన్నవారు కంటి సమస్యలు ఎదుర్కొంటారు. వారందరికీ ఇళ్ల వద్దనే రేటినోపతి వైద్య పరీక్షలు నిర్వహించేందుకు అవస రమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. డెంగ్యూ జ్వరాలను ఆదిలోనే గుర్తించి సరైన వైద్యం అందించాలని వైద్యుల ను ఆదేశించారు. జ్వరం లక్షణాలతో వచ్చే వారందరికీ రక్త పరీక్ష లు నిర్వహించి డెంగ్యూ లేదా వైరల్ జ్వరాల ఎలాంటి జ్వరం ఉందో గుర్తించి అవసరమైన వైద్యం అందించాలని సూచించారు. ఈ నెలలో ఇప్పటి వరకు నిర్వహించిన రక్త పరీక్షల రిజిస్టరును కలెక్టర్ పరిశీలించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. శ్రీనివాసులు, ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. రంగారావు,ప్రోగ్రాం ఆఫీసర్ డా.సాయినాథ్‌రెడ్డి, ఇతర ప్రొఫెసర్లు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## విపిఓలు తరచుగా గ్రామాలను సందర్శించాలి

### జోగులాంబ గద్వాల డివిజన్ జోన్ డిఐజిఎల్ఎస్ చౌహాన్


పోలీస్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో మొక్క నాటుతున్న డిఐజి చౌహాన్

**ఆత్మకూర్ సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** సమాజంలో నేరాలను అదుపు చేసే కార్యక్రమంలో భాగంగా విలేజ్ పోలీస్ అధికారులు తరచుగా గ్రామాలను సందర్శించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగించాలని జోగులాంబ గద్వాల డివిజన్ జోన్ డిఐజి ఎల్ ఎస్ చౌహాన్ పోలీసులను ఆదేశించారు. వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం రోజు ఆత్మకూరు పోలీస్ సర్కిల్ కార్యాల యాన్ని ఆయన సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో రెండు మూడు రోజుల్లో గణేష్ నిమజ్జోత్సవాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూఆయా గ్రామాల్లోఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నిమజ్జోత్స వాలను శాంతియుతంగా జరుపుకునే విధంగా చర్యలు తీసుకో వాలని ఆదేశించారు.అంతేకాకుండా గతంలో రౌడీ శీటర్లుగా ఓపెన్ చేసిన వారిని తరచుగా వారిపై నిగా ఉంచి శాంతిభద్రతలు నెల కొల్పే విషయంలో కఠినంగా వ్యవహరించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని అమలు చేస్తూనే శాంతిభద్రతలను కాపాడాల్సిన అవసరం పోలీ సులపై ఎంతైనా ఉందని ఆయన సూచించారు. అంతకు ముందుగా డిఐజి చౌహాన్‌ను వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు పుష్పగుచ్ఛం అందజేసి సాధారణంగా ఆహ్వానించగా ఆత్మకూర్ పోలీస్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో డిఐజి మొక్కను నాటారు అనంతరం పోలీసులచే గౌరవ వందనం స్వీకరించారు. గణేష్ నిమజ్జోత్సవ కార్యక్రమంలో డీజేలు అనుమతి లేని విషయాన్ని గుర్తించి పోలీసులుకఠినంగా వ్యవహరించాలని స్పష్టంగా ఆదేశాలు జారీ చేశారు ఆత్మకూరు పోలీస్ సర్కిల్ కార్యాలయంలో రికార్డుల ను పరిశీలించిన అనంతరం ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ సిఐ శివకుమార్, ఎస్సై నరేందర్, మదనాపూర్ ఎస్సై శేఖర్ రెడ్డి తదితరులతో పాటుగా పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రాకు లబ్ధి చేకూర్చేందుకే ముఖ్యమంత్రి కుట్ర

### బిఆర్ఎస్ నాయకులు


గాంధీ చౌరస్తాలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

**ఆత్మకూర్ సెప్టెంబర్2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి గుండె కాయ వంటి కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారం నిర్వహించి ఆంధ్రప్రదేశ్‌కులబ్ధి చేకూర్చేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్రలు పందుతున్నారని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రవికుమార్ యాదవ్ ఆత్మకూర్ మాజీ ఎంపీపీ బంగా రు శ్రీనివాసులు రేచింతల సింగిల్ విండో అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులు తీవ్రస్థాయిలో ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజె క్టుపై జస్టిస్ పిసి గోస్ట్ నివేదిక ఆధారంగా కేసును సిబిఐకి బదిలీ చేసి నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడానికి కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా మూసివేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని అందులో భాగంగానే కెసిఆర్ పై నిందలు వేస్తూ ఆంధ్రప్రదేశ్ లోని బనకచర్ల ప్రాజెక్టుకు పరోక్షంగా సహకార అందించేందుకే బిజెపి మరియు కాంగ్రెస్ పార్టీలో కలిసి కుట్టల పన్నుతున్నాయని వారు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మంగళవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని గాంధీ చౌరస్తాలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తో పాటుగా ధర్నా నిర్వ హించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతానికి నీళ్ల, నిధులు,నియామకాలు చేపట్టిన ఘనత బీహార్ ఎస్ అధినేత కేసిఆర్‌కే దక్కుతుందని ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాత్రం ప్రకటనలకే పరిమితం అవుతూ కనీస హక్కు లు కాపాడే విషయంలో కూడా ఘోరంగా విఫలమయ్యారని వారు ఆక్షేపించారు గడిచిన 20 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా రైతులు యూరియా కొరతతో పల్లడిల్లుతుంటే ప్రజలను దృష్టి మరలచే కార్యక్రమంలో భాగంగానే కాలేశ్వరం ప్రాజెక్టును తెరపైకి తెచ్చారని వారు అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలు కాపాడే విధంగా బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకో వడమే కాకుండా కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీరు అందించి తెలంగాణ ప్రాంతాన్ని సశ్యామలం చేసేందుకు చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా వనపర్తి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ ఆక్ట్ 30అమల్లో ఉన్న నేప థ్యంలో ధర్నాలకు మరియు నిరసన కార్యక్రమాలకు తావు లేదని ఆత్మ కొరసై నరేందర్ పలుమార్లు టిఆర్ఎస్ నేతలను వేడుకు న్నప్పటికీ ఫలితం లేకపోయింది తద్వారా టిఆర్ఎస్ పార్టీ ఆధ్వ ర్యంలో కొనసాగిన ధర్నామూలంగా ఎక్కడి వాహనాలు అక్కడి నిలిచిపోవడంతో ప్రజలుతీవ్రెక్కట్లకు గురయ్యారు.ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ పార్టీనాయకులు వీరేశలింగం, జానకి రాములు, కోటేశ్వర్, కొత్త బోయ శేఖర్, సోంబాబు, గోపన్నపేట ఆంజనేయు లు, వెంకటన్న తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**కల్వకుర్తి, సెప్టెంబర్2 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలంలోని కుర్మిద్ద తండా గ్రామానికి చెందిన మూడవత్ డిప్లానాయక్ అనారోగ్యంతో మృతి చెందారు. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుం బానికి సంతాపం తెలిపి తక్షణ ఆర్థిక సహాయం సమకూర్చారు. మృతుడి కుటుంబాన్ని ఉప్పల ట్రస్ట్ సభ్యులు మంగళవారం పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.గ్రామంలోని బిఆర్ఎస్ నాయకులు హనుమంతు నాయక్, భీమ్లా నాయక్, వెంకటయ్య, సేవియా నాయక్, గసియా, రవీ నాయక్, చింటూ, యాదమ్మ, తారమ్మ, సంతోష్ నాయక్ తదితరులు పాల్గొని, మృతుడి కుటుంబానికి ధైర్యం చెప్పి సానుభూతి తెలిపారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణీ

**కల్వకుర్తి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటిలోని 6,7, 18వార్డులలో నూతనంగా మంజూరైన 60మంది లబ్దిదారులకు మంగళ వారం నూతన రేషన్ కార్డులను మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ పంపిణి చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్‌లు గోరటి శ్రీనివాసులు, నాయకులు చిన్న రాంరెడ్డి, సైదుల్,శీను,శేఖర్,రాము, మహేష్, లబ్దిదారులు పాల్గొన్నారు.

## బిజ్వార్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**ఊట్కూర్, సెప్టెంబరు2 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర క్రీడల శాఖ, మత్స్య, డైరీ శాఖల మంత్రివర్యులు డా. వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు ఊట్కూరు మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సూర్య ప్రకాశ్ రెడ్డి, రాయికోడు ఆనంద్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు కోరం మహేష్ కుమార్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు లింగం కొత్తపల్లి కాంట్రాక్టర్ జుకరయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలి

**వెల్దండ, సెప్టెంబర్2 ప్రభాతవార్త:** రోడ్డుపై ప్రయాణించే ప్రతి ప్రయా ణికులు రోడ్డు భద్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఎస్సై కురుమూర్తి అన్నారు. మండల కేంద్రంలోని హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై మంగళవారం ఎస్సై కురుమూర్తిఆధ్వర్యంలో వాహ నాల తనిఖీ చేపట్టి బ్రీత్ టెస్టింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనాలు నడిపే వారు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని, సీటు బెల్టు ధరించాలని, వేగ నియంత్రణ పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. సురక్షితమైన ప్రయాణమే క్షేమమని అన్నారు.కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

## చేనేత కార్మికుల సమస్యపై జోలి శాఖ అధికారుల సర్వే


సర్వే చేస్తున్న అధికారులు

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు2 ప్రభాతవార్త:** నారా యణపేట జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ ఇండ్ల రిజిస్ట్రే షన్ పట్టాలు, సహకార సంఘం సభ్యత్వం పై జౌళి శాఖ ఏడి బాబురావు బృందం మంగళవారం గాంధీనగర్ ఇండ్ల సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ టౌన్ కార్యదర్శి కెంచ నారాయణ,టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు బి నర్సింహ, టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఏ.నరసింహ మాట్లాడుతూనారాయణపేట పట్టణంలో చేనేత సహకార సంఘం 1951 సంవత్సరంలో ఏర్పడిందన్నారు. దాదాపు 4265 కార్మికులు పనిచేస్తున్నారన్నారు. గాంధీ నగర్ కాలనీకి చెందిన చేనేత కార్మికులకు సంఘం తరపున వంద మందికి ఇండ్లు నిర్మించి ఇచ్చినారు, చేనేత పనిముట్లు ఇచ్చి కాలనీ నిర్మించారు.ఇంటి రిజిస్ట్రేషన్ పట్టాలు లేక కార్మికులు ఇబ్బంది పడుతు న్నారన్నారు. ఇండ్ల పట్టాలను వెంటనే ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేనేత మీనా ఆధారపడి జీవిస్తున్న కార్మికులను పేర్లను సొసైటీ నుండి తొలగిం చడం అన్యాయమన్నారు. ఇప్పుడున్నా సహకార సంఘంలో 72 మంది సభ్యులు మాత్రమే ఉన్నార న్నారు.నారాయణపేట పట్టణంలో వందలాది మంది కార్మికులు చేనేత వృత్తిని నమ్ముకొని మొగ్గలు నేస్తున్న కార్మికులకు జౌళి శాఖ అధికారి ఎడి వెంటనే సహకార సంఘం సభ్యత్వాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో చేనేత కార్మికులను కూడగట్టుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. సర్వేలో నరసింహులు, నాగేందర్,సచిన్ అంబర్నాథ్, అశోక్, చంద్రకాంత్, సుదర్శన్, గోపి, బాలాజీ, మల్లేష్ నందు, అంబదాస్, వెంకట్రావు, ప్రవీణ్ శంకర్, నాగేందర్ ఉన్నారు.

## పియులో విభాగాధిపతుల నియామకం

### ఉత్తర్వులు జారీ చేసిన వీసీ శ్రీనివాస్

**మహబూబ్‌గర్ బ్యూరో, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** పాలమూరు విశ్వవిద్యాలయంలో వివిధ డిపార్ట్మెంట్ల విభాగాల అధిపతులను నియమిస్తూ ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ వైస్ ఛాన్సలర్ పాలమూరు విశ్వవిద్యాలయంఉత్తర్వులు జారీ చేశారు. ఎమ్మెస్సీ కెమిస్ట్రీ విభా గాధిపతిగాడా. విజయలక్ష్మి,ఫిజిక్స్ విభాగ అధిపతిగా డా. అంకం భాస్కర్,పొలిటికల్ సైన్స్ విభాగ్యపతిగా డా.నాగంకుమార స్వామి, ఇంగ్లీష్ విభాగతిపధిగా డా.మాలవి,మైక్రో బయాలజీ విభాగాధిపతి గా డా.డి. మధుసూదన్ రెడ్డిని నియమిస్తూ ప్రొఫెసర్ జిఎన్ శ్రీని వాస్ ఉత్తర్వులు జారీచేశారు. అలాగే ఉస్మానియా యూనివర్సిటీ, ప్రొఫెసర్ ఎం రాములు ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్, ప్రొఫెసర్ ఎంసునీతరెడ్డి ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ, ఉస్మానియా విశ్వ విద్యాలయం,ప్రొఫెసర్ కేకృష్ణ చైతన్యఫ్యాకల్టీ ఆఫ్ కామర్స్అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ ఉస్మానియా విశ్వ విద్యాలయం, ప్రొఫెసర్ ఏ రామకృష్ణ ఫ్యాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఉస్మానియా విశ్వవిద్యాలయం డిన్స్‌గా నియమిస్తూ ప్రొఫెసర్ జి న్ శ్రీనివాస్ వైస్ ఛాన్సలర్ పాల మూరు విశ్వవిద్యాలయం ఉత్తర్వులు జారీ చేశారు.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

### మాజీ ఎంపిపి అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు2 ప్రభాతవార్త:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటుతామని నారాయణపేట మాజీ ఎంపిపి అమ్మకోళ్ళ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.మంగళవారం నారాయణపేట పార్టీ కార్యాలయంలో ఆయన మండల పార్టీ అధ్యక్షుడు వి.రాములుతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 20నెలలకే అన్ని రంగాల్లో విఫలం అయిందని అన్నారు. ఇంతవరకు నారాయణపేట నియోజకవర్గంలో బిఆర్ ఎస్‌పాలనలో జరిగిన అభివృద్దే తప్పా కాంగ్రెస్ ప్రభుత్వం ఒక తట్ట బుట్ట మట్టి వేసి ఒక్క అభ్బివృద్ధి పనులు చేయలేదనీ విమ ర్శించారు. బిఆర్ఎస్ పాలనలోనే జిల్లా సాధించామని మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశామని,కలెక్టరేట్ భవనం నిర్మించామని,కరెంటు సమస్య లు పరిష్కరించామని రోడ్లు వెడల్పులు చేసుకు న్నామని ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు.కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిపచ్చి వాగ్దానాలతో ప్రజలను మోసం చేసిందనీ అన్నారు. ప్రజలు 20 నెలలకే విసిగి పోయారని రానున్న స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు పట్టం కట్టడం ఖాయమని కాంగ్రెస్‌ను బొంద పెట్టడం ఖాయమని అన్నారు.ఈ సమావేశంలో నాయకులు పి.రాములు, భగవంతు,కుమ్మరి రాములు,జలాల్ పూర్ చెన్నారెడ్డి పాల్గొన్నారు.

## హరిత్ విద్యాలయ రేటింగ్‌పై శిక్షణ

**దామరగిద్ద, సెప్టెంబరు2 ప్రభాతవార్త:** స్వచ్ఛ ఏవం హరిత్ విద్యా లయ పై మంగళవారం దామరగిద్ద మండల కేంద్రంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించటం జరిగింది.పాఠశాలలో ఉన్నటువంటి తాగునీటి సదుపాయం,ఇంకుడు గుంత,కిచెన్ గార్డెన్ ,పచ్చదనం, టాయిలెట్స్,మరియు హ్యాండ్ వాష్ తదితర అంశాలను ఎస్ హెచ్ ఆర్‌వి ఆప్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. ఇందులో వచ్చిన రేటింగ్‌ను బట్టి జిల్లా స్థాయికి 08, రాష్ట్ర స్థాయికి 20,జాతీయ స్థాయికి 200 పాఠశాలలను ఎంపిక చేయటం జరుగుతుంది అని తెలియజేస్తూ రిజిస్ట్రేషన్ మరియు సర్వే వివరాలు ఎలా నమోదు చేయాలో రిసోర్స్ పర్సన్స్ వివరించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి శ్రీ.కృష్ణా రెడ్డి మాట్లాడుతూ గడువు లోపల ప్రతి పాఠశాలరిజిస్ట్రేషన్ మరియు సర్వేపూర్తి చేయాలని ఆదేశించా రు.జిల్లా, రాష్ట్రస్థాయికి మనం మండల నుంచి పాఠశాలలు ఎన్నిక కావాలని ఆశాబావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అన్నపూర్ణ, సురేష్, సత్యనారాయణ, నాగిరెడ్డి అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు/ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

## శోభాయాత్రకు కట్టుదిట్టమైన బందోబస్తు

**ఊట్కూర్, సెప్టెంబరు2 ప్రభాతవార్త:** వినాయక నవరాత్రి ఉత్స వాల సందర్భంగా శోభాయాత్ర మార్గాలను నారాయణపేట జిల్లా డీఎస్పీ ఎన్. లింగయ్య మంగళవారం సాయంత్రం పరిశీలించారు. పెద్ద చెరువు వద్ద క్రేన్ ఏర్పాటు ప్రదేశాన్ని, బారికేట్లు అమర్చే ప్రాంతాలను సీఐరామ్‌లాల్, ఎస్సై రమేష్‌లతో సమీక్షించారు. డీఎస్పీ మాట్లాడుతూ,శోభాయాత్ర రూట్లలో కట్టుదిట్టమైన బందో బస్తు, రూఫ్‌టాప్ సెక్యూరిటీ, ట్రాఫిక్ డైవర్షన్ చర్యలు చేపడతాం. భక్తుల భద్రత కోసం గజఈతగాళ్లను కూడా నియమించాం. చిన్న పిల్లలు, వృద్ధులు నిమజ్జనం ప్రదేశానికి రాకుండా జాగ్రత్తలు తీసు కుంటాం అన్నారు.శాంతియుతంగా ఉత్సవాలు ముగిసేలా అన్ని శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సీఐ రామ్‌లాల్, ఎస్సై రమేష్, గణేష్ మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

## గడప గడపకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ

**నవాబుపేట, సెప్టెంబరు2 ప్రభాతవార్త:** మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మాజీ డిసిసి అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్‌రెడ్డి, మండల కాంగ్రెస్‌నాయకుల ఆధ్వర్యంలో నవాబు పేట, కొండాపూర్ గ్రామంలో గడప గడపకు తిరిగి నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సంద ర్భంగా రేషన్‌కార్డు పొందిన లబ్ధిదారులు జడ్చర్లఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**కృష్ణ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఐనాపూర్ రైల్వే పరిధిలో ఉన్న అండర్ బ్రిడ్జి రహదారి మరమ్మత్తు పలు గ్రామాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణకు వినతిపత్రం అందజేసిన బీజేపీ నాయ కులు. చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్న పలు అభివృద్ధి పనుల గురించి వినతిపత్రం ద్వారా ఆమెకు తెలిపారు. దీనిపై సానుకూ లంగా స్పందించిన ఎంపీ డీకే అరుణ నిలిచిపోయిన పనులు వేగవంతమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం ముఖ్య నాయకులు బలరాంరెడ్డి, జయానంద్ రెడ్డి, ఉమ్మడి మాగనూర్ మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప, మాజీ వైస్ ఎంపీపీ ఆర్ వెంకటేష్, మాజీ అధ్యక్షులు జెగ్గిలి ఉసెనప్ప,ఇనాపూర్ గ్రామ నాయకులు నర్సింహారెడ్డి, జి బస్వరాజ్, ఆర్.శరణు, నర్సింహా, వెంకటేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

## కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

### కవిత సస్పెన్షన్‌పై మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

**మహబూబ్‌నగర్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** కొద్ది రోజులుగా ఎమ్మెల్సీ కవిత చేసే పనుల వలన పార్టీకి నష్టం జరుగుతుందని మాజీ మంత్రి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్‌పై స్పందించారు. అధినేత కేసిఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ అంటే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ, 60 లక్షల మంది సైనికులు, నాయకులు, కార్యకర్తలు ఉన్న సైన్యం అని, కేసీఆర్ గతంలోనే చెప్పారు తప్పు చేస్తే కుటుంబ సభ్యులనైనా సహించమన్నారని ఆ మేరకు కట్టుబడి ఈరోజు కవిత విషయంలో నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. కన్నకూతురు కంటే కూడా కష్టంలో పార్టీకి అండగా ఉన్న కార్యకర్తల భవిష్యత్తు ముఖ్యమని తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయమన్నారు. పార్టీ కంటే ఎవరు పెద్దవారు కాదనే విషయం ఈ నిర్ణయంతో స్పష్టమైందన్నారు. ఆనాడు తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డారని, ఈ రోజు పార్టీకోసం కన్న బిడ్డను కూడా వదులుకున్న గొప్ప నాయకుడు కేసీఆర్ అని స్పష్టం చేశారు.

# కాళేశ్వరంపై అసమర్థ కాంగ్రెస్ కుట్రలు

- రైతులకు అండగా నిలిచి రాజులను చేసినందుకా కేసులు?
- కాళేశ్వరం కేసు సిబిఐకి అప్పజెప్పడం అంటే ప్రాజెక్టును ఎండబెట్టడమే..
- కాంగ్రెస్, బిజెపి కలిసే బిఆర్ఎస్‌పై కుట్రలు
- నాగర్‌కర్నూల్‌లో నిర్వహించిన బిఆర్ఎస్ ధర్నాలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజల సంక్షేమం, రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని బృహత్తర ప్రాజెక్టులను నిర్మించి నందుకు కెసిఆర్‌పై కుట్రలు చేసి కేసులు పెట్టారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేమర్రి జనార్దన్‌రెడ్డిలు తీవ్రస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చేరిగారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి చేయడం చేతకాక సాగునీటి ప్రాజెక్టులతో ప్రజలు రైతులు బాగుపడుతుంటే ఓర్వలేక కేసీఆర్‌కు వస్తున్న ఆదరణను చూసి కుట్రలకు తెర లేపుతున్నారని వారు ఆరోపించారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు, రైతులకు యూరియా అందించాలనే నినాదంతో మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు మర్రి జనార్దన్ రెడ్డి నివాసం నుంచి భారీగా ర్యాలీతో నల్లవెల్లి కూడలికి చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థ పాలన కారణంగా రైతులకు సకాలంలో అందించాల్సిన యూరియా అందకపోవడంతో పొలాలలో ఉండాల్సిన రైతులు నేడు రోడ్లపై యూరియా కోసం ధర్నా చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, రైతులను రాజులు చేసినందుకా కెసిఆర్‌పై సిబిఐ కేసులు పెడతారా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తుందని ఇప్పటికి రూ.2లక్షల కోట్లు అప్పులు చేసి ఏం అభివృద్ధి చేశారు చెప్పాలని కెసిఆర్ గురించి మాట్లాడే కనీస నైతిక హక్కు ముఖ్యమంత్రికి గాని మంత్రులకు గానీ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం ఒకటైందని, బడే భాయ్ చోటే భాయ్ అన్న విధంగా మాట్లాడుకుంటూ రైతులకు అందించాల్సిన యూరియా అందించకుండా రెండు పార్టీలు రైతులను మోసం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలుపెరగని పోరాటం చేసి తెలంగాణ సమాజాన్ని ఒక్కతాటిపైకి తెచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ఆత్మ గౌరవాన్ని నిలిపినందుకు కేసీఆర్‌పై సిబిఐతో కుట్రలు పన్ని కేసులు చేస్తారా అని ప్రశ్నించారు. పరిపాలన సౌలభ్యం కోసం జిల్లాల ఏర్పాటు తాగునీటి ప్రాజెక్టులు గోదావరి, కృష్ణ నదులలో నీటి వాటాకు అనుగుణంగా ప్రాజెక్టుల నిర్మాణం, ప్రతి గ్రామానికి ప్రతి పెంటకు మారుమూల ప్రాంతాలకు సైతం మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందించిన గొప్ప ధీరుడు కేసీఆర్ అన్నారు. సర్వం తెలంగాణ కోసం ధారపోసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపిన కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం పుట్ర కేసులు పెట్టి బదునాం చేయాలని చూస్తే తెలంగాణ పౌరులు చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరంపై అవినీతి లేదని, ఆరు కోట్ల రూపాయల జరిమానా వేసిందని దానికి రాష్ట్ర ప్రభుత్వం కమిషన్‌కి రూ.5కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి ఖర్చు చేశారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరంలో ఎలాంటి అవినీతి జరగలేదని ఉద్దేశపూర్వకంగానే కెసిఆర్ ఆనవాళ్ల లేకుండా చేయాలని రెండు ప్రభుత్వాలు కుట్రలు పడుతున్నాయని ఘాటుగా విమర్శించారు. చంద్రబాబు మెప్పుకోసం బనకచెరువు ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేసిఆర్‌పై తప్పుడు కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి పోలీసు బందోబస్తు లేకుండా బయటికి వచ్చే దమ్ము ఉందా అని సవాల్ విసిరారు. ఈ జిల్లాలో ఉన్న మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డికి రైతులు యూరియా లేక రైతులు పడుతున్న కష్టాలు వాళ్లకు తెలియదా, వారికి రైతుల మీద ఏమాత్రం ప్రేమఉన్న తమ పదవులకు రాజీనామా చేసిధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చిన కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసివినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీసత్తావరం నరసింహారెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ హనుమంతరావు, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచులు గుండ్లపల్లి శేఖర్ రెడ్డి, గంగారం అశోక్, టిఆర్ఎస్ నాయకులు జోగు ప్రదీప్, బాబురావు, కరణ్‌లాల్, ఆయా గ్రామాలకు చెందిన టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,


మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



ధర్నా చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు


ర్యాలీగా వస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**కెసిఆర్‌పై విచారణ అంటేనే తెలంగాణ రైతన్నను అవమానించినట్లే..**

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు2 ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి నది జలాలను ఆంధ్ర ప్రదేశ్ తరలించేందుకు రేవంత్ రెడ్డి కుట్రయని బిఆర్ఎస్ పార్టీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డితో పాటు పలువురు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి నదీ జలాలను ఆంధ్రకు తరలించేందుకు రేవంత్ రెడ్డి కుట్ర దీని వెనుక ఉన్న శక్తులు వాటి ఉద్దేశాలు ఏమిటో ప్రజలకు తెలియజెప్పాలన్నారు. కెసిఆర్‌పై విచారణ అంటేనే తెలంగాణ రైతన్న అవమానించినట్లే అన్నారు. కెసిఆర్ పుణ్యాన దాదాపు పాలమూరు ప్రాజెక్టు తొంబై శాతం పనులు పూర్తి అయ్యాయని కాంగ్రెస్ ప్రభుత్వం కాలువలను టెండర్లు పిలిచి తొందరగా నీళ్లు ఇవ్వాలన్నారు. తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డియని తెలంగాణ కోసం ఏనాడు జైలుకు వెళ్లలేదని తెలంగాణ నినాదం చేయని వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, పట్టణ, మండల అధ్యక్షులు, కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు సోషల్ మీడియా సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం : బీఆర్ఎస్ నాయకులు**

**ధన్వాడ, ఆగస్టు 2 ప్రభాతవార్త:** ధన్వాడ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ధన్వాడ మండల కేంద్రంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకటరెడ్డి, ధన్వాడ మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎం.వెంకట్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు డీ.సుధీర్ కుమార్ రావు, ప్రధాన కార్యదర్శి కే.చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, బీసి సెల్ అధ్యక్షులు వడ్ల శాంతి కుమార్, పార్టీ సీనియర్ నాయకులు జుట్ల సత్యనారాయణ గౌడ్, నారాయణ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ భగవంత్ రెడ్డి, హన్మన్పల్లి నాగిరెడ్డి, అలుగు మీది శివా, ఇర్ఫాన్, వసీం, వెంకటేష్, కుర్వ నవీన్, ఆరిఫ్, బాలకృష్ణ పాల్గొన్నారు.

**దామరిగిద్ద, సెప్టెంబరు2 ప్రభాతవార్త:** క్షాళేశ్వరంపై కుట్రలు చేసి కేసీఆర్‌పై నిందలు వేసి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దామరగిద్ద మండలంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్‌యస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేసి నిరసన తెలపడం జరిగింది. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్య క్షుడు సుభాష్, ప్రధాన కార్యదర్శి వన్నాడి చంద్రకాంత్, నాయకులు మాజీ ఎంపీపీ బక్క నరసప్ప, మాజీ సర్పంచ్ తిప్పన్న, వెంకట్ రెడ్డి, భీమ్‌రెడ్డి, గ్యాంగ్‌హనుమంతు, మాణిక్యప్ప, హనుమంతు, కార్యకర్తలు, విద్యార్థి యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ ధర ప్రకారం పరిహారం చెల్లించాలి

(మొదటి పేజీ తరువాయి)

సంఘం ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్యను భూ నిర్వాసితులు కలిసి తమ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భువనగిరిలోనిగంధమల్ల ప్రాజెక్టులో 24 లక్షలు పరిహారం చెల్లించగా, తమకు మాత్రం కేవలం 14 లక్షలు మాత్రమే ఇస్తామని చెప్పడం దారుణమని అన్నారు. పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయితే పాలమూరు రైతుకు మేలు జరగాలికానీ, ఇక్కడ అన్యాయం జరుగుతోందని విమర్శించారు. ప్రాజెక్టు నిర్మాణానికి 4,300 కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం, నిర్వాసితులనుఆదుకోవడానికి 1,000 కోట్లు కేటాయించి వారిని సంతృప్తి పరచవచ్చుని సూచించారు. రైతులు కోల్పోయే భూమి వారి జీవనాధారమని, దానిని కోల్పోతే వారు పూర్తి నిరాశ్రయులవుతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై తాను, తమ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావుతో కలిసిముఖ్యమంత్రిని కలిసినప్పుడు, పరిహారం పెంచుతామని చెప్పినప్పటికీ ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని నరసయ్య తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రితో అనేక సమస్యలపై చర్చించామన్నారు. నారాయణపేట జిల్లాలో కోటకొండ గ్రామాన్ని, మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కూడా చెప్పినట్టు తెలిపారు. 2013 భూ నిర్వాసిత చట్టం ప్రకారం బహిరంగ మార్కెట్ ధరల ఆధారంగా నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. నారాయణపేట, కానుకుర్తిలో భూ నిర్వాసితులు రిలే దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ పోరాటంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ భూ నిర్వాసితులకు అండగా ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై ఒత్తిడి తీసుకొచ్చి న్యాయం జరిగేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన మొదటి ప్రాజెక్టు నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం, ముఖ్యమంత్రి సొంత జిల్లాలో భూ నిర్వాసి తులు భూమి ఇస్తాము అంటుంటే, వారికి తగిననష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది అన్నారు. వెంటనే భూనిర్వాసితులకు నష్టపరిహారం పెంచి ఇవ్వాలని, ఎకరాకు 35 లక్షలకు తగ్గకుండా ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ లైన్ జిల్లా కార్యదర్శి బి.రాము, డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, జిల్లా నాయకులు సలీం, యాదగిరి, భగవంతు, శారద, భూ నిర్వాసితులు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సేవలు మరువలేనివి

**వెల్దండ, సెప్టెంబర్2 ప్రభాతవార్త:** దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో మంగళవారం వైఎస్సార్ వర్ధంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, నాయకులు తిరుపతిరెడ్డి, పుల్లయ్య, శ్రీనివాస్ యాదవ్, కృష్ణముదిరాజు, ఎర్ర శీను ముదిరాజు, రమేష్, కిష్టాల్‌తోపాటు తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**కల్వకుర్తి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలంలోని తాండ్ర గ్రామానికి చెందిన లష్కర్ శ్రీను ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాయితి ఆశాదీప్ రెడ్డి మంగళవారం మృతుని కుటుంబానికి రూ.20వేల సహాయాన్నిమృతుడి కుటుంబానికి అందజేసి మానవత్వం చాటుకున్నారు. లష్కర్ శ్రీను కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయకుమార్‌రెడ్డి, జయసింహారెడ్డి, మాజీ వాడు సభ్యులు బాలకిష్టి, ఆనంద్, అశోక్, మల్లేష్‌గౌడ్, పాండు, జహంగీర్, జంగయ్య, ఇదమ్మయ్య, కృష్ణయ్య, బాలస్వామి, సుల్తాన్, జావిద్, శివ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి బాలుడి ప్రాణం కాపాడిన నామాజీ

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు2 ప్రభాతవార్త:** రక్తం లేక ఆపదలో ఉన్న ఏడాది బాలునికి నారాయణ పేట మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బిజెపిజిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ రక్తం ఇచ్చి ఆపదనుంచి గట్టెక్కించారు. ఈ సంఘటన మంగళవారంనారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో జరిగింది. ఊట్కూర్ మండలం చిన్న పోర్ల గ్రామానికి చెందిన హన్మంతు ఏడాది వయసు కుమారుడు వేణుకు శరీరంలో నాలుగు శాతం రక్తము మాత్రమే ఉండడంతో అత్యవసరంగా ఓ నెగిటివ్ + బ్లడ్ కావాలని డాక్టర్లు సూచించారు. అందుకోసం తండ్రి ప్రయత్నం చేసి ఆ బ్లడ్ గ్రూపు ఉన్న నందు నామాజీ నీ సంప్రదించి అడగగానే ఆయన ముందుకు వచ్చి రక్తదానం చేసి రక్తం అందించి ఆబాలుడిని కాపాడారు. రక్తం ఇచ్చిన నందు నామాజీకి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా తన రక్తం ఒక భవిష్యత్ ఉన్న బాలునికి ఉపయోగపడడం ఆనందంగా ఉందని నందు నామాజీ అన్నారు.

## ఓటరు జాబితా విడుదల

**ఊట్కూర్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** ఊట్కూర్ మండలంలోని గ్రామపంచాయతీలకు సంబంధించిన ఓటర్ల జాబితాను జిల్లా పంచాయతీ అధికారి ప్రజల పరిశీలనకు ఉంచారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం – 2018 ప్రకారం ఈ జాబితాను సిద్ధం చేసి, సంబంధిత గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారి కార్యాలయంలో పరిశీలనకు అందుబాటులో ఉంచారు. ఓటర్ల పేర్లు చేర్పు, తొలగింపు లేదా సవరణలపై ఎటువంటి అభ్యంతరాలు ఉన్నా, నిర్దిష్ట విధానంలో అభ్యర్థనలు సమర్పించాలని అధికారులు సూచించారు.

## యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు

**బిజినేపల్లి, సెప్టెంబరు2 ప్రభాతవార్త:** యూరియా కోసం అన్నదాతలు ఆగమాగవుతున్నారు. మంగళవారం యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు ధర్నా చేసేందుకు ప్రయత్నించారు. రోజుల తరబడి క్యూలో నిల్చోలేక అవస్థలు పడలేకపోతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎరువుల లారీ ఎప్పుడొస్తే అప్పుడిస్తామని అధికారులు చెబుతుండగా ఎన్ని రోజులు ఈ తండ్లాటని అన్నదాతలు మండిపడ్డారు. సకాలంలో యూరియా అందజేయాలని రైతులు రోడ్డెక్కగా ఎస్ఐ కె.శ్రీనివాస్ రైతులకు నచ్చజెప్పి ధర్నా విరమింపజేసి ఎరువుల దుకాణం దారుల నుంచి టోకెన్లు అందించడంతో రైతులు వెళ్లిపోయారు.

**నారాయణ పేట, సెప్టెంబరు2 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కేంద్రంలో యూరియా కావాలంటూ రైతులకు సరిపడిన యూరియాను అధికారులు ఇవ్వడం లేదంటూ బస్టాండ్ ముందు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేసిన రైతులు గత కొన్ని రోజులుగా రైతులకు తప్పని తిప్పలు నాలుగు బస్తాలు కావాల్సి వస్తే ఒక బస్తా ఇవ్వడం దారుణమని అన్నారు ఈ విషయం తెలుసుకున్న ఎస్సై వెంకటేశ్వర్లు ఏఎస్ఐ ఆంజనేయులు రైతులకు నచ్చజెప్పే ప్రయత్నంచేయగా యూరియా ఇస్తామని అధికారులు వచ్చి హామీ ఇస్తేనే విరమిస్తామనిఅన్నారుఏవో దగ్గర ఎస్సై వెంకటేశ్వర్లు ఫోన్లో మాట్లాడి సాయంత్రానికల్లా ఎనిమిది వందల బస్తాల యూరియా వస్తుందని తెలపడంతో రైతులు నిరసన విరమించారు.


రోడ్డుపై బైఠాయించిన రైతులు

## రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నల్లబ్యాడ్జీలతో నిరసన

**మక్తల్ టౌన్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం సిబిఐ విచారణలను ఆదేశించడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్, పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్య క్షుడు జుట్ల చిన్న హనుమంతులు మాజీ సర్పంచులు ప్రతాపరెడ్డి శ్రీనివాస్ గౌడ్ వెంకటేశ్వర్‌రెడ్డి శేఖర్‌రెడ్డి నరసింహాయాదవ్ బోయ లక్ష్మన్ వసంత్ గౌడ్ నారాయణరెడ్డి వెంకటయ్య గౌడ్ వసంత్‌గౌడ్, లక్ష్మణ్ మాజీ ఎంపిటిసిలుఅశిరెడ్డి, వెంకటయ్య, నర్సిరెడ్డి, గుడిగండ్ల తిరుపతయ్య, మాజీ కౌన్సిలర్ అన్వర్ హుస్సేన్, మంతన్గోడు ఆశప్ప, సుదర్శన్ గౌడ్, చందాపూర్, అశోక్ గౌడు, జుట్లశంకర్, జుట్ల సాగర్, రఘు, పూజారి కురుమయ్య, సిద్దు శ్రవణ్ కుమార్, శివారెడ్డి, వన్యకారి రాజు, అశోక్‌శ్రీధర్, భాష, బాలప్ప, తిరుమలేష్‌గౌడ్, సిద్దు, మనన్, కురువ భూత్పూర్ నరసింహులు, తిరుమలేష్ గౌడ్, సత్యనారాయణగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, ఎలిగండ్ల బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి తేలింది

–పిసి ఘోష్ నివేదికలో స్పష్టమైంది
–టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఏపి మిథున్ రెడ్డి, సంజీవ్ ముదిరాజ్



మాట్లాడుతున్న మిథున్ రెడ్డి

**మహబూబ్‌నగర్, సెప్టెంబరు2 ప్రభాతవార్త:** అవినీతి చేసి తప్పించుకుంటామంటే ఎట్టి పరిస్థితుల్లో కుదరదని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఏపి మిథున్‌రెడ్డి, సంజీవ్ ముదిరాజ్‌లు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తుతో ముడిపడి ఉందని, కాళేశ్వరం ప్రాజెక్టు పేరు మీద గత ప్రభుత్వ కాలంలో జరిగిన అవినీతి, అక్రమాలు, నిరక్ష్యం అన్నీ బయటకు వచ్చాయన్నారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ 650 పేజీల నివేదికను సమర్పించరన్నారు. ఈ నివేదికలో చాలా స్పష్టంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అప్పటి మంత్రులు, ఉన్నతాధికారులు బాధ్యత వహించాల్సి ఉన్నారన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతా లోపాలు, ఖర్చుల పెంపులు, ఆర్థిక దోపిడీ అన్ని నిరూపితమయ్యాయన్నారు. మేడిగడ్డ బరాజ్ కూలిపోవడం ఈ అవినీతి, నిర్లక్ష్యానికి ప్రత్యక్ష సాక్ష్యమన్నారు. ప్రజలడబ్బులో చేసిన ఈ మోసాన్ని మేము వదిలి పెట్టమన్నారు. సిట్, సిబిఐ ద్వారా కాకుండా, పూర్తి నిష్పాక్షికత కోసం ఈ కేసును విచారణకు అప్పగించాలని మా ప్రభుత్వం ప్రజల పక్షన నిర్ణయించమన్నారు. ఇది రాజకీయ ప్రతీకారం కాదని, ఇది రాష్ట్ర ప్రజలకున్యాయం చేయడానికి, నిజం బయట పెట్టడానికి తీసుకున్న ధైర్య నిర్ణయమన్నారు. ప్రజల నిధులు దోచుకున్నవారెవరో, ఎవరికి లాభం చేకూరిందో, ప్రతిపైసా ఎక్కడికి వెళ్లిందో బయటపడుతుందన్నారు. కాళేశ్వరం అసలు ఉద్దేశం రైతుకు నీరు ఇవ్వడమేనని, బీఆర్ఎస్ ప్రభుత్వం దానినివ్యక్తిగత లాభం కోసం అవినీతి యంత్రంగా మార్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మూడ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, సిరాజ్ ఖాద్రీ, బెనహర్ తదితరులు ఉన్నారు.

## అన్ని మండలాలకు యూరియా సరఫరా చేయాలి

–మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశం
–జడ్చర్ల రైల్వే స్టేషన్లో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డితో కలిసి యూరియా రేక్ పరిశీలన


యూరియా గూడ్స్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ చిత్రంలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

**జడ్చర్ల సెప్టెంబరు2 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లాకు వచ్చిన యూరియాను అన్ని మండ లాలకు అవసరం బట్టి సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, జడ్చర్ల శాసన సభ్యులు జె.అనిరుధ్‌రెడ్డితో కలిసి జడ్చర్ల రైల్వేస్టేషన్ గూడ్స్‌షెడ్‌కు వచ్చిన యూరియా రేక్‌ను పరిశీలించారు. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నారాయణ పేట జిల్లాలకు కలిపి 1500 మెట్రిక్ టన్నులు యూరియా రేక్ వచ్చిందని తెలిపారు. ఇందులో మహబూబ్ నగర్ కు 550 మెట్రిక్ టన్నులు, నాగర్ కర్నూల్ కు 650 మెట్రిక్ టన్నులు, నారాయణ పేటకు 300 మెట్రిక్ టన్నుల యూరియా జడ్చర్ల రైల్వేస్టేషన్ గూడ్స్ షెడ్‌కు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. మహబూబ్‌నగర్‌కు వచ్చిన 550మెట్రిక్ టన్నుల యూరియాను అన్ని మండలాలకు అవసరం బట్టి సరఫరా చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంటజిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్, మండల వ్యవసాయ అధికారి గోపినాథ్ ఉన్నారు.

## ప్రజాపాలనలోనే పల్లెల అభివృద్ధి

**చిన్న చింతకుంట, సెప్టెంబరు 2 ప్రభాతవార్త :** తెలంగాణలో ప్రజా పాలనలో పల్లెలు అభివృద్ధి చెందేందుకుఅధిక నిధులు కేటాయిస్తున్నామని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం తన సొంత గ్రామమైన ధమగ్నాపూర్‌లో రూ.84 లక్షల నిధులతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలందరూ ప్రజాపాలనకు మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందిస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. అభివృద్ధిలో భాగంగానే గ్రామంలో డ్రైనేజీలు, సిసి రోడ్లు, బస్టాండ్, అంగన్‌వాడి కేంద్రాల నిర్మాణానికిగాను ఆయన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కథలప్ప, అప్పంపల్లి విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, నాయకులు ఏ మధుసూదన్ రెడ్డి, అనిల్‌రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, రామన్ గౌడ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తహసీల్దార్ పనితీరుపై అసహనం

▶▶ భూసమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి ▶▶ నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్


భూ భారతి పెండింగ్ సమస్యలను పూర్తి చేయాలని తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ ఆదేశిస్తున్న జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**లింగాల, సెప్టెంబరు2 ప్రభాతవార్త:** నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలంలో వీధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ పనితీరుపై నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అసహనం వ్యక్తం చేశారు. మంగళవారం అచ్చంపేట నియోజకవర్గంలోని లింగాల మండల తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతు సదస్సులో వచ్చిన భూ భారతి దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. మండలంలో మొత్తం 652 దరఖాస్తులు రాగా ఇప్పటివరకు కేవలం 82 దరఖాస్తులు మాత్రమే పరిష్కారమయ్యాయని, మిగతా దరఖాస్తులు ఎందుకు పరిష్కారం కాలేదో పూర్తి వివరాలను తహసిల్దార్‌తో అడిగి తెలుసుకున్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సులోవచ్చిన దరఖాస్తులను పెండింగ్లో ఉంచినందుకు కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా చూడాలని, ప్రభుత్వ సూచనలు ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం ద్వారా ప్రతి సామాన్య రైతులకు ప్రజలకు భూ సమస్యల పరిష్కారంలో అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్‌బిలో చేర్చిన భూములసమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూ భారతి కొత్త ఆర్ఓఆర్ 2025 చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువులోపు సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన ప్రజలకు అందుబాటులోఉంటూ భూసమస్యలు పెండింగ్ లేకుండా పని చేయాలని తహసిల్దార్ కు కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ పాండు నాయక్, డిప్యూటీ తహసిల్దార్ కృష్ణాజీ, ఆర్ ఐ అనిల్ రెవిన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- బిజెపి రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి

**వెల్దండ, సెప్టెంబర్2 ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారెంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా విఫలమైందని జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యులు బిజెపిరాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి అన్నారు. వెల్దండ మండలంలోని కుప్పగండ్ల గ్రామంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయాలని కోరుతూ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి, రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ దేవిలు హజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆరు గ్యారంటీలలో 420 పథకాలు ప్రభుత్వం ఏర్పడిన వెంబడేఅమలు చేస్తామని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీలను తుంగలో తొక్కిప్రజలను మోసం చేశారని, అట్టి పార్టీని ఎక్కడికక్కడ నిలదీయాలన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కండే హరిప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు కుర్మిద్ద యాదగిరి, మాజీ సర్పంచ్ మట్ట శారదమ్మ, తాటికొండ కృష్ణారెడ్డి, మట్ట పరమేశ్వర్ గౌడ్, శ్రీనివాస్ చారి, శ్రీశైలం, అశోక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

# కాళేశ్వరం నిర్మాణానికే లక్ష కోట్లు ఖర్చు కాలేదు..

**అవినీతి లక్ష కోట్లు ఎక్కడ జరిగింది..**
**సీఎం, మంత్రులు, కాంగ్రెస్ నాయకులు ప్రజలకు చెప్పాలి**
**గోదావరి జలాలు తరలించే కుట్ర**
**బిజెపి, రేవంత్ రెడ్డి, చంద్రబాబు కుమ్మకు**
**16 మంది ఎంపీలకు యూరియా తేవడం చేతకాలేదు**
**బిఆర్ఎస్ హయాంలో రైతులకు స్వర్ణ యుగం**
**జడ్చర్ల ధర్నాలో మాజీ మంత్రి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి**


ధర్నాలో మాట్లాడుతున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

**జడ్చర్ల, సెప్టెంబరు2 ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికే లక్ష కోట్లు కాలేదని, సీఎం రేవంత్ రెడ్డి నుంచి చోటామోటా లీడర్ వరకు లక్షకోట్ల అవినీతి అంటూ ఇష్టం ఉన్నట్లు మాట్లాడుతున్నారని మరి లక్ష కోట్ల అవినీతి ఎక్కడ జరిగిందో ప్రజలకు చెప్పాలని మాజీ మంత్రి బి.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణను సిబిఐకి అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ జడ్చర్ల ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కమిషన్ లు, సిబిఐ, ఈడిలు బిఆర్ఎస్ పార్టీని, కేసీఆర్‌ని ఏం చేయలేవని తేల్చి చెప్పేశారు. కాళేశ్వరం కమిషన్ దాదాపు రెండేళ్ళు విచారణ చేసినా ప్రాజెక్టులో లొసుగులు దొరకలేదని, కమిషన్ రిపోర్ట్‌లో ఏంలేదనిపరువు పోతుందనే ఉద్దేశ్యంతో కేసీఆర్‌ను ఎట్లా అయినా ఇరికించాలని సీబీఐకి ప్రభుత్వం అప్పగించిందని ఆరోపించారు. మేడిగడ్డ మరమ్మతు చేయకుండా తెలంగాణ రైతులకు గోదావరి జలాలు దక్కకుండా కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. మోదీ, చంద్రబాబు, రేవంత్‌రెడ్డి కలిసి గోదావరి జలాలు ఏపీకి తరలించే కుట్ర చేస్తున్నారని, తెలంగాణ ప్రయోజనాలు దెబ్బ తీయాలి అనుకుంటున్నారు. మనం అంత కలిసికట్టుగా అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాళేశ్వరంలో లక్షకోట్ల అవినీతి అని జరిగిందని తెలిసినోడు తెల్వనోడు అందరూ మాట్లాడుతున్నారు ప్రాజెక్టు ఖర్చు లక్ష కోట్లు కానపుడు అవినీతి లక్ష కోట్లు ఎట్లా జరుగుతుందని ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు. ఎలా పడితే అలా మాట్లాడేవాళ్ళకు సిగ్గుశరం ఉండాలని ఘాటుగా స్పందించారు. కాంగ్రెస్ కి ప్రజలు అవకాశం ఇచ్చారు. పని చేసి మంచి పేరు తెచ్చుకోవాలని హితవు చెప్పారు. ఇరవై నెలలుగా కేసీఆర్‌ను బద్నాం చేయడమే పనిగా పెట్టుకున్నారని చెప్పారు. మళ్ళీ కాంగ్రెస్ గెలిచేది లేదని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి ఆరు గ్యారెంటీలు అమలుచేసే దమ్ములేక కేసీఆర్‌పైబురద జల్లుతున్నారని, బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల కాలం రైతులకు స్వర్ణ యుగమన్నారు. బడేభాయ్... చోటే భాయ్ ఇద్దరు కలిసి రైతులకు యూరియా కష్టాలు తెచ్చారని, జాతీయ పార్టీలు ఉంటే రాష్ట్రాల గతి ఇలానే ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. 16 మంది ఎంపీలకుయూరియా తెప్పించడానికి చేతనైతలేదని మండిపడ్డారు. ధర్నాలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కోడికల్ యాదయ్య, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ దొరేపల్లి లక్ష్మి, కౌన్సిలర్లు, సర్పంచ్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రనిల్ చందర్, నాయకులు పిట్టల మురళి, బాలాజీ రామ్మోహన్, నాగిరెడ్డి, శ్రీశైలం యాదవ్, పిఏసీఎస్ చైర్మన్ సుదర్శన్‌గౌడ్, కరాటే శీను, శంకర్ నాయక్, వీరేష్, సూరి, బాలు, ఈటె శీను, తదితరులు పాల్గొన్నారు.